RNI NO : TEL TEL2023/46567

# అక్షర వేదం

www.aksharavedam.com

ప్రతి అక్షరం ప్రజల పక్షం

తెలుగు దిన పత్రిక

**విలేకరులు కావలెను**

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును.

చీఫ్ ఎడిటర్: పందిల్ల రవీందర్ (9030653934)
ఎడిటర్ : పొన్నం ప్రసాద్ గౌడ్ (9666992524)

కరీంనగర్ సంపుటి : 03 సంచిక - 264 పేజీలు - 08 వెల - 02/- గురువారం 14 ఆగస్టు 2025

## సుప్రీంకోర్టు సంచలన తీర్పు

**గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకం రద్దు**

**కోదండరాం, అలీఖాన్ నియామకం చెల్లదు**

**గవర్నర్ నియామకంపై దాసోజ్ శ్రవణ్ పిటిషన్**

**తదుపరి విచారణ సెప్టెంబర్ 17కు వాయిదా**



**అక్షర వేదం/న్యూఢిల్లీ, ఆగస్టు 13:** సుప్రీం కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. తెలంగాణలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీ నియామకాలపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. గవర్నర్ కోటాలో నియమితులైన ఎమ్మెల్సీ కోదండరాం, అలీఖాన్ నియామకం రద్దు చేస్తూ.. సుప్రీం ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్, సత్యనారాయణ పిటిషన్లపై విచారణ చేపట్టిన న్యాయస్థానం కోదండరాం, అలీఖాన్ నియామకం రద్దు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. రెండు ఎమ్మెల్సీ స్థానాలలో తాజా నామినేషన్లు తమ తుది తీర్పుకి లోబడే ఉంటాయని సుప్రీంకోర్టు చెప్పుకొచ్చింది. కోదండరాం, అలీఖాన్‌లు తెలంగాణ గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా నియామకం అయిన విషయం తెలిసిందే. అయితే వీరి నియామకం అక్రమంగా జరిగిందని.. దాసోజు శ్రవణ్, సత్యనారాయణలు గవర్నర్‌కు తెలిపారు. గవర్నర్ వీరి వాదనను తిరస్కరించడంతో.. సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వారి నియామకాలపై విచారణ జరిపి నియామకాన్ని రద్దు చేయాలని బీఆర్ఎస్ నేతలు సుప్రీంను కోరారు. ఈ మేరకు బుధవారం విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం.. ఆగస్టు 14, 2024 తీర్పులో మార్పులు చేస్తూ.. వారి నియామకం చెల్లదని తీర్పును వెలువరించింది. తదుపరి విచారణను మిగతా2లో...

## అత్యవసర సేవలకు సిద్ధంగా ఉండాలి

**- భారీ వర్షాల నేపథ్యంలో మంత్రి దామోదర ఆదేశం**




**అక్షర వేదం/హైదరాబాద్,ఆగస్ట్13:** రాష్ట్రానికి 3 రోజుల పాటు భారీ వర్ష సూచన ఉన్నందున ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని మంత్రి దామోదర రాజనర్సింహ సూచించారు. ఈ మేరకు బుధవారం ఉదయం ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో మంత్రి టెలీకాన్ఫరన్స్ నిర్వహించారు. హాస్పిటళ్ల సూపరింటెండెంట్లు, ఆర్ఎంవోలు, మెడికల్ ఆఫీసర్లు, డాక్టర్లు, మిగతా2లో...

## భారత్‌పై ట్రంప్ సుంకాల దాడి..

**- అమెరికా వెళ్లనున్న ప్రధాని మోడీ!**



**అక్షర వేదం/న్యూఢిల్లీ: ఆగస్టు 13:** అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్.. భారత్ పై సుంకాల మీద సుంకాలు విధిస్తున్న నేపథ్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ యుఎస్ లో పర్యటించనున్నట్లు తెలుస్తోంది. రష్యా నుంచి ఆయిల్ కొనుగోలు ఆపేయాలంటూ.. మిగతా2లో...



## భారీ వర్షాలతో నిండుకుండలా సాగర్

**- 26గేట్లు ఎత్తి నీటిని విడుదల చేసిన అధికారులు**

**అక్షర వేదం/నాగార్జునసాగర్,ఆగస్టు 13:** నాగార్జున సాగర్ జలాశయం నిండుకుండలా మారింది. దీంతో ప్రాజెక్టులో 26 గేట్లు- ఎత్తి నీరు విడుదల చేస్తున్నారు. జలాశయం వద్ద ఇన్‌ఫ్లో 2,28,601 క్యూసెక్కులు, ఔట్‌ఎలో 2,47,986 క్యూసెక్కులుగా ఉంది. నాగార్జునసాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు.. కాగా ప్రస్తుత నీటిమట్టం 589.20 అడుగులుగా నమోదైంది. పూర్తి నీటినిల్వ సామర్థం 312.04 టీ-ఎంసీలు.. కాగా ప్రస్తుతం 309.65 టీఎంసీలకు చేరింది. తెలంగాణ మిగతా2లో...

## రాఖీ పౌర్ణమి సందర్భంగా ఆర్టీసీలో రద్దీ

**● మొత్తం 3.68 కోట్ల మంది రాకపోకలు ● అందులో 2.51 కోట్ల ఉచిత ప్రయాణాలు ● సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ వెల్లడి**




**అక్షర వేదం/హైదరాబాద్,ఆగస్ట్13:** రాఖీ పౌర్ణమి సందర్భంగా తెలంగాణ ఆర్టీసీ బస్సులను మహిళలు పెద్ద ఎత్తున వినియోగించుకున్నారని.. ఆరు రోజుల్లో మొత్తం 3.68 కోట్ల మంది రాకపోకలు సాగించగా.. అందులో 2.51 కోట్ల ఉచిత ప్రయాణాలు ఉన్నాయని సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు. ఈ నెల 9న రాఖీ పండుగ రోజున 45.62 లక్షల మంది మహిళలు ప్రయాణించగా.. ఈ నెల 11న అత్యధికంగా 45.94 లక్షల మంది రాకపోకలు సాగించారని పేర్కొన్నారు. ఒక్కరోజులో ఇంతమంది మహిళలు ప్రయాణించడం ఇదే తొలిసారి అని పేర్కొన్నారు. గత ఏడాది రాఖీకి 2.75 కోట్ల ప్రయాణికులను గమ్యస్థానాలకు చేసిందని, ఈ ఏడాది 3.68 కోట్ల మంది రాకపోకలు సాగించారన్నారు. గతేడాదితో పోలిస్తే 92.95 లక్షల మంది ఎక్కువగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారని.. ఈ ఏడాది మిగతా2లో...




## రెండేళ్లయినా ఆరు గ్యారెంటీలేవీ

**ఎక్కడికైనా వెళ్లి ప్రజలను అడుగుదామా**

**డిప్యూటి సిఎం భట్టికి కెటిఆర్ సవాల్**

**అక్షర వేదం/హైదరాబాద్,ఆగస్ట్13:** డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుధవారం తన ఎక్స్ ఖాతా వేదికగా విమర్శలు గుప్పించారు. అందులోభాగంగా డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్కకు ఆరుగ గ్యారెంటీల వాగ్దానం గుర్తుందా ? అని ప్రశ్నించారు. 100 రోజులు కాదు.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి మిగతా2లో...

## తెలంగాణ పట్ల కేంద్రం వివక్ష

**అధునాతన ప్యాకేజీ కంపెనీకి దక్కని అనుమతి**


**కేంద్రం తీరుపై మంత్రి శ్రీధర్ బాబు అసహనం**


2లో

**ఎక్కువ ధృవీకరణ**

**పత్రాలకు అనుమతి మంచిదే**

**విచారణ సందర్భంగా సుప్రీం వ్యాఖ్య**




## బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణపై విచారణ

**అక్షర వేదం/న్యూఢిల్లీ: ఆగస్టు 13:** బీహార్‌లో ఓటర్ల జాబితాను సవరించాలనే ఎన్నికల కమిషన్ నిర్ణయాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు బుధవారం మరోసారి విచారించింది. ఈ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్య బాగ్చీ ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. గతంలో ఏడు ధ్రువీకరణ పత్రాలకంటే.. ప్రస్తుతం 11 పత్రాలను అనుమతించడం ఓటర్లకు ప్రయోజనకరంగా మిగతా2లో...

## తెలంగాణ అంతటా రెండ్రోజుల పాటు రెడ్ అలర్ట్

**రాష్ట్రంలో ఐదు రోజుల పాటు ఈదురు గాలులు**

**వాతావరణ కేంద్రం డైరెక్టర్ నాగరత్న**



**అక్షర వేదం/హైదరాబాద్,ఆగస్ట్13:** తెలంగాణ అంతటికీ రెండ్రోజుల పాటు రెడ్ అలర్ట్ జారీ చేసినట్లు- వాతావరణ కేంద్రం డైరెక్టర్ నాగరత్న తెలిపారు. రాష్ట్రంలో ఐదు రోజుల పాటు- గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయి. ఉత్తర తెలంగాణలో 17న వర్ష తీవ్రత అధికంగా ఉండే అవకాశం ఉంది. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. దీని ప్రభావంతో రాష్ట్రంలో నాలుగు రోజుల పాటు- భారీ వర్షాలు కురుస్తాయని నాగరత్న తెలిపారు. సంగారెడ్డి, వికారాబాద్, మెదక్, మేడ్చల్-మల్కాజ్‌గిరి, యాదాద్రి భువనగిరి, ఖమ్మం, భద్రాద్రి, భూపాలపల్లి, ములుగు జిల్లాలకు రెడ్ కలర్ వార్నింగ్ జారీ చేసినట్లు మిగతా2లో...

# భారత్‌పై ట్రంప్ సుంకాల దాడి..

(మొదటి పేజీ తరువాయి)

భారత్ పై ట్రంప్ రెండు సార్లు 25 శాతం చొప్పును అధనపు సుంకాలను విధించిన సంగతి తెలిసిందే. మేం చెప్పినట్లు వినకపోతే.. ముందు ముందు ఇంకా పెంచుతామని ట్రంప్ హెచ్చరించాడు. ఈ క్రమంలో ప్రధాని మోడీ వచ్చే నెల సెప్టెంబర్ లో న్యూయార్క్‌కు వెళ్లే అవకాశం ఉందని అధికారిక వర్గాలు తెలిపాయి. అక్కడ 80వ ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశం సెప్టెంబర్ 9న ప్రారంభమవుతుంది. ఉన్నత స్థాయి జనరల్ డిబేట్ సెప్టెంబర్ 23-29 వరకు కొనసాగుతుంది.ఈ సమావేశాలకు ప్రధాని మోడీ, ట్రంప్ తోపాటు పలువురు ప్రపంచ నేతలు హాజరుకానున్నారు. ఈ సమావేశాల సందర్భంగా ప్రధాని మోడీ, ట్రంప్ భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ సమావేశంలో భారత్-అమెరికా మధ్య నెలకొన్న వాణిజ్య సమస్యలపై పరిష్కారం కోసం ట్రంప్ తో మోడీ చర్చించనున్నట్లు తెలుస్తోంది. అలాగే, పలు దేశాల అధిపతులతో ప్రధాని మోడీ ద్వైపాక్షిక చర్చలు జరిపే ఛాన్స్ ఉన్నట్లు సమాచారం.

# భారీ వర్షాలతో నిండుకుండలా సాగర్

(మొదటి పేజీ తరువాయి)

వ్యాప్తంగా గత వారం రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పలు జిల్లాల్లో వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. పలు చెరువులు, కుంటలు వరదలతో నిండిపోయాయి. దీంతో దుగువ ప్రాంతాలకు వరద ప్రవాహం ఉధృతంగా కొనసాగుతోంది. ఇక, భారీ వర్షాలతో సాగర్ జలాశయంలోకి పెద్ద ఎత్తు వరద నీరు వచ్చే చేరుతుంది. దీంతో సాగార్ డ్యామ్ నిండుకుండలా మారింది. అధికారులు జలాశయం 26 గేట్లను ఎత్తి నీటిని కిందకు విడుదల చేస్తున్నారు. సాగర్ జలాశయం వద్ద జలకళ సంతరించుకోవడంతో అధిక సంఖ్యలో జనాలు వస్తున్నారు. సాగర్ అందాలను చూసేందుకు వచ్చే సందర్శకులతో డ్యామ్ వద్ద సందడి వాతావరణం నెలకొంది.

# అత్యవసర సేవలకు సిద్ధంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

సిబ్బంది ఈ మూడు రోజులు కచ్చితంగా హాస్పిటల్స్‌లోనే ఉండాలన్నారు. ఇందుకు అనుగుణంగా ఏర్పాట్లు- చేసుకోవాలన్నారు. అందరి సెలవులు రద్దు చేయాలని ఉన్నతాధికారులను మంత్రి ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో వచ్చే రోగులకు, గర్భిణులకు తక్షణమే వైద్య సేవలు అందించాలని, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్టిమే-టె-డ్ డెలివరీ డేట్ దగ్గరగా ఉన్న గర్భిణులను హాస్పిటల్స్‌లోని బర్త్ వెయిటింగ్ రూమ్స్‌కు తరలించి సేవలందించాలన్నారు. అంబులెన్స్‌లు, 102 వాహనాలు అన్నీ సిద్ధంగా ఉంచుకోవాలని, ఎక్కడ ఎమర్జెన్సీ ఉన్నా తక్షణమే వెళ్లి పేషెంట్‌ను తరలించేలా డ్రైవర్లు, ఈఎంటీ-లను 24 గంటలు అందుబాటు-లో ఉంచుకోవాలన్నారు. హాస్పిటళ్లలో విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, పవర్ కట్ అయిన మరుక్షణమే జనరేటర్స్ ప్రారంభించి రోగులకు ఇబ్బంది లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఎలక్ట్రీష్రియన్లను 24 గంటలు హాస్పిటల్‌లో అందుబాటులో ఉంచుకోవా లన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో హాస్పిటల్స్ లోపలికి నీరు చేరకుండా, నిల్వ ఉండకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులంతా ఈ మూడు రోజులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ, ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించి, అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

# రాఖీ పౌర్ణమి సందర్భంగా ఆర్టీసీలో రద్దీ

(మొదటి పేజీ తరువాయి)

2.28 కోట్ల కిలోమీటర్లు ఆర్టీసీ బస్సులు తిరిగాయన్నారు. గత ఏడాదితో పోల్చితే 53 లక్షల కిలో మీటర్లను అదనంగా సంస్థ బస్సులను తిపిందని చెప్పుకొచ్చారు. రాఖీ పౌర్ణమికి మహాలక్ష్మి పథకాన్ని మహిళలు పెద్ద ఎత్తున వినియోగించుకుని ఉచితంగా రాకపోకలు సాగించడంపై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సైతం హర్షం వ్యక్తం చేశారు. అన్నాచెల్లెల్ల బంధం ఎంత గొప్పదో ఈ రాఖీ గణాంకాలు తెలియజేస్తున్నాయన్నారు. సంస్థ సామర్థ్యాన్ని అంతా ఉపయోగిం చుకుని రాఖీ పండుగకు రికార్డుస్థాయిలో ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేసిన ఆర్టీసీ అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. రాఖీ పండుగను త్యాగం చేసి, భారీ వర్షాల్లోనూ నిబద్ధత, అంకితభావం, క్రమశిక్షణతో పనిచేశారంటూ ప్రశంసించారు. రద్దీలోనూ మహాలక్ష్మి-మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్య పథకాన్ని విజయవంతంగా అమలు చేశారన్నారు. ముందస్తు ప్రణాళికతో పాటు- సిబ్బంది నిబద్ధతతో పనిచేయడం వల్లే రాఖీ పండుగకు లక్షలాది మంది ప్రయాణికులను క్షేమంగా సిబ్బంది గమ్యస్థానాలకు చేర్చారని టీ-జీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ తెలిపారు. ఈ రాఖీ పండుగ ఆపరేషన్స్ సంస్థలో సరికొత్త రికార్డులను నమోదు చేసిందని, ఈ నెల 11న ఒక్క రోజులో అత్యధికంగా 68.45 లక్షల మంది ప్రయాణించారని చెప్పారు. ప్రజారవాణా వ్యవస్థపై ప్రజల ఆదరాభిమానాలు ఎంతలా ఉన్నాయో చెప్పేందుకు ఈ రికార్డులే నిదర్శనమని చెప్పారు. ఆర్టీసీకి సహకరిస్తూ.. ప్రజా రవాణా వ్యవస్తను ఆదరిస్తోన్న, ప్రోత్సహిస్తోన్న ప్రయాణికులందరికీ సజ్జనార్ కృతజ్ఞతలు తెలిపారు.

# రెండేళ్లయినా ఆరు గ్యారెంటీలేవీ

(మొదటి పేజీ తరువాయి)

వచ్చి దాదాపు 2 సంవత్సరాలు అయినా ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను ఇంకా నెరవేర్చలేదంటూ మండిపడ్డారు. ఇచ్చిన హామీలు అమలు చేశామని తెలంగాణలోని ఏ గ్రామానికైనా వెళ్లి చెప్పగలరా? అంటూ డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్కను కేటిఆర్ తన ఎక్స్ ఖాతా వేదికగా సూటిగా ప్రశ్నించారు. ఇప్పటికే అబద్దాలు చెప్పిన మీ నాయకులను ప్రజలు వెంబడిస్తున్నరని ఆగ్రహం వ్యక్తం చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు- క్యాబినెట్ మంత్రులంతా తెలంగాణలో ఎక్కడికైనా వెళ్లి.. తమ ప్రభుత్వం ఆరు హామీలు నెరవేర్చామని చెప్పాలని ఆయన సూచించారు. మీ అబద్ధాలు, తప్పుడు ప్రచారాలపై ప్రజలు మిమ్మల్ని తరిమికొట్టక పోతే.. నేను రాజకీయాలను విడిచి పెడతానంటూ డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్కకు బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీ-ఆర్ సవాల్ విసిరారు.

# తెలంగాణ అంతటా రెండ్రోజుల పాటు రెడ్ అలర్ట్

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. హైదరాబాద్, హనుమకొండ, ఆదిలాబాద్, జనగామ, కామారెడ్డి, కుమురం భీం, ఆసిఫాబాద్, మహబూబాబాద్, మంచిర్యాల, నల్గొండ, రంగారెడ్డి, సిద్దిపేట, వరంగల్ జిల్లాలకు ఆరెంజ్ కలర్ వార్నింగ్ జారీ చేసినట్లు- చెప్పారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. రాష్ట్రమంతటా రేపు కూడా వర్షాలు కొనసాగే అవకాశం ఉందని నాగరత్న వివరించారు. నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశాం. రేపు మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో అత్యంత భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో వర్ష తీవ్రత ఎక్కువగా ఉంటుంది. ఇవాళ జీహెచ్ఎంసీ పరిధిలో రెడ్ అలర్ట్.. రేపు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశామని అన్నారు.

# సుప్రీంకోర్టు సంచలన తీర్పు

(మొదటి పేజీ తరువాయి)

సెప్టెంబర్ 17వ తేదీకి వాయిదా వేసింది. తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరామ్, అమిర్ అలీఖాన్ నియామకాలపై సర్వోన్నత న్యాయస్థానం స్టే విధించింది. వారి నియామకాలను నిలిపివేస్తూ తీర్పు ఇచ్చింది. తదుపరి ఉత్తర్వులకు అనుగుణంగా ఎంపిక ఉండాలని పేర్కొంటూ గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను ధర్మాసనం సవరించింది. మధ్యంతర ఉత్తర్వుల తర్వాత ప్రమాణస్వీకారం చేయడం తప్పు అని సుప్రీంకోర్టు పేర్కొంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక గవర్నర్ కోటాలో కోదండరామ్, ఆమీర్ అలీఖాన్ నియామకమైన విషయం తెలిసిందే. ఇద్దరిని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా నామినేట్ చేసింది. అయితే, దీన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ అప్పటి ఎమ్మెల్సీ అభ్యర్థులు దాసోజు శ్రావణ్, సత్యనారాయణ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు ఆయా పిటిషన్లపై విచారించిన సుప్రీంకోర్టు.. ఎమ్మెల్సీలుగా కోదండ రామ్, ఆలీఖాన్ ప్రమాణ స్వీకారాన్ని తప్పుపట్టింది. గతంలో ఇద్దరు ఎమ్మెల్సీల ఎన్నికపై సుప్రీంకోర్టు స్టే విధించిన విషయం తెలిసిందే. తదుపరి ఉత్తర్వులకు అనుగుణంగా ఎంపిక ఉండాలని మధ్యంతర ఉత్తర్వులు వెలువరించింది. గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను ధర్మాసనం సవరించింది. మధ్యంతర ఉత్తర్వుల తర్వాత ప్రమాణస్వీకారం చేయడం తప్పని సుప్రీంకోర్టు పేర్కొంది. ఉత్తర్వులు జారీ చేస్తామని జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహత ధర్మాసనం స్పష్టం చేసింది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కేసీఆర్ ప్రభుత్వం ఎమ్మెల్సీలుగా దాసోజు శ్రావణ్, సత్యనారాయణను ఎమ్మెల్సీలుగా నామినేట్ చేసింది. వీరిద్దరిని అభ్యర్థిత్వాలను అప్పటి గవర్నర్ తమిళసై తిరస్కరించారు. గవర్నర్ అభ్యర్థిత్వాలను తిరస్కరించడంతో శ్రావణ్, సత్యనారాయణ ఇద్దరూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఎన్నికల అనంతరం 2024 జనవరి 13న ప్రొఫెసర్ కోదండ రామ్, అలీఖాన్ పేర్లను రేవంత్‌రెడ్డి సర్కారు ప్రతిపాదించింది. గవర్నర్ వీరిద్దరి అభ్యర్థిత్వాలను ఆమోదించారు. గవర్నర్ నిర్ణయంపై హైకోర్టును ఆశ్రయించారు. కోదండ రామ్, అలీఖాన్ నియామకాలను హైకోర్టు రద్దు చేసింది. ఆ తర్వాత మరోసారి రేవంత్ సర్కారు మళ్లీ అవే పేర్లను గవర్నర్‌కు సిఫారసు చేసింది. గవర్నర్ ఆమోదంతో ఇద్దరు ఎమ్మెల్సీలుగా నియామకమయ్యారు. గవర్నర్ నిర్ణయంపై ఆగస్టు 4న దాసోజు శ్రవణ్, సత్యనారాయణ ఇద్దరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. గవర్నర్ కార్యాలయం సైతం సుప్రీంకోర్టులో పిటిషన్ వేసింది. విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం కోదండ రామ్, ఆలీఖాన్ ప్రమాణస్వీకారాన్ని తప్పుపట్టింది. అయితే ఈ విషయంపై తాజాగా ఎమ్మెల్సీ ఆమిర్ అలీఖాన్ స్పందించారు. సుప్రీం కోర్టు ఈ విధమైన తీర్పు ఇస్తుందని అనుకోలేదని అసహనం వ్యక్తం చేశారు. కోర్టు ఆర్డర్ చదివిన తర్వాత అన్ని మాట్లాడుతానని పేర్కొన్నారు. లాయర్ కాల్ చేసి సుప్రీం కోర్టులో జరిగిన విషయాలు చెప్పారని వివరించారు. తాను మొన్నటి వరకు జర్నలిస్టును అని ఎలాంటి రాజకీయం బ్యాక్ గ్రౌండ్ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తనతో ఇంకా ప్రభుత్వ పెద్దలు మాట్లాడలేదని అలీఖాన్ స్పష్టం చేశారు.

# బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణపై విచారణ

(మొదటి పేజీ తరువాయి)

ఉంటుందని ధర్మాసనం పేర్కొంది. ఆధార్ మినహా అనేక ఇతర డాక్యుమెంట్లను పరిగణలోకి తీసుకోవడాన్ని ధర్మాసనం గుర్తు చేసింది. గతంలో బిహార్‌లో నిర్వహించిన రివిజన్‌లో ఏడు ధ్రువీకరపత్రాలను అనుమతించారని.. ప్రత్యేక సవరణలో 11 డాక్యుమెంట్లను ఈసీ అనుమతి ఇస్తుందని.. దీన్ని పరిశీలిస్తే ఓటర్లకు అనుకూలంగానే కనిపిస్తుందని ధర్మాసనం తెలిపింది. ఆధార్ అనుమతించడం లేదనే పిటిషనర్ల వాదనను అర్థం చేసుకున్న ప్పటికీ అనేక పత్రాలను పరిగణలోకి తీసుకుంటున్నట్లుగా ధర్మాసనం గుర్తు చేసింది. అయితే, ఈ వాదనలతో పిటిషనర్ తరఫు న్యాయవాది అభిషేక్ సింఘ్వీ విభేదించారు. ధ్రువపత్రాల సంఖ్య ఎక్కువగా ఉన్నా.. అందరికీ అందుబాటులో లేవని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పాస్‌పోర్టులను ఉదహరించారు. బిహార్‌లో కేవలం ఒకటి నుంచి రెండుశాతం మంది వద్దే పాస్ పోస్టులు ఉన్నాయన్నారు. దీనికి స్పందించిన ధర్మాసనం 36లక్షల మందికి పాస్‌పోర్టులు ఉన్నాయని.. ఇది మంచి సంఖ్యగానే కనిపిస్తోందని చెప్పింది. ఆయా ప్రభుత్వ విభాగాల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకున్న తర్వాతే ధ్రువపత్రాల జాబితా రూపొందిస్తారని జస్టిస్ జోయ్‌మ ల్య బాగ్చీ తెలిపారు. ఇదిలా ఉండగా.. ఈ అంశంపై మంగళవారం సైతం సుప్రీంకోర్టులో విచారణ జరిగిన విషయం తెలిసిందే. పౌరులను చేర్చడం, కానివారిని ఓటరు జాబితా నుంచి మినహాయించడం ఎన్నికల కమిషన్ అధికార పరిధిలోనిదని ధర్మాసనం పేర్కొంది. సర్‌లో ఆధార్, ఓటర్ కార్డును పౌరసత్వానికి రుజువుగా పరిగణించలేమన్న ఈసీ వాదనలను సమర్థించింది. పార్లమెంట్ లోపల, వెలుపల 'సర్' అంశంపై వివాదం పెరుగుతున్న నేపథ్యంలో.. ఈసీ చేపట్టిన ఈ కార్యక్రమంపై విశ్వాసం కోల్పోవడమే సమస్య అని.. అంతకు మించి ఏమీ లేదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది.

# సావర్కర్, గాడ్సే భావజాలం వారితో ప్రమాదం



**- తనకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే: రాహుల్ గాంధీ**

**అక్షర వేదం/న్యూఢిల్లీ: ఆగస్టు 13:** వీరసావర్కర్ ను ఉద్దేశిస్తూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై పరువునష్టం కేసు నమోదైన విషయం తెలిసిందే. అయితే.. సావర్కర్, గాడ్సే భావజాలాన్ని అనుసరిస్తున్న వారి నుంచి తనకు ముప్పు పొంచి ఉండొచ్చని రాహుల్ పుణె కోర్టుకు తెలిపారు. ఈ నేపథ్యంలో తనకు అవసరమైన భద్రత అందించడం కేంద్రం బాధ్యత అని పేర్కొన్నారు. 2023లో లండన్ పర్యటన సమయంలో సావర్కర్‌ను ఉద్దేశిస్తూ రాహుల్ గాంధీ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో సావర్కర్ మునిమనవడు సాత్యకి సావర్కర్ ఆయనపై పరువునష్టం దావా దాఖలు చేశారు. ఈ కేసుకు సంబంధించి ప్రాథమిక ఆధారాలు ఉన్నట్లు- పోలీసులు గతంలో తేల్చారు. దీనిపై పుణెలోని ప్రజాప్రతినిధుల కోర్టులో విచారణ ఇంకా ప్రారంభం కావాల్సి ఉంది. ఈ క్రమంలోనే రాహుల్ గాంధీ తరఫు న్యాయవాది కోర్టుకు తాజాగా ఓ వినతిపత్రం సమర్పించారు. తనకు నాథూరాం గాడ్సే, సావర్కర్ కుటుంబాలతో సంబంధం ఉందని సాత్యకి గతంలో వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఆయన గత చరిత్రను దృష్టిలో పెట్టుకుని, ప్రస్తుత రాజకీయ వాతావరణాన్ని పరిగణనలోకి తీసుకుంటే.. సావర్కర్, గాడ్సే భావజాలానికి మద్దతు ఇచ్చే వ్యక్తుల నుంచి రాహుల్ గాంధీకి ముప్పు పొంచి ఉండే అవకాశాలను కొట్టిపారేయలేం. ఇటు-వంటి పరిస్థితుల్లో ఆయనకు రక్షణ కల్పించడం రాజ్యాంగబద్ధమైన బాధ్యతని అందులో పేర్కొన్నారు. విచారణను ఆలస్యం చేయాలనే ఉద్దేశంతోనే రాహుల్ గాంధీ ఈ అప్లికేషన్‌ను దాఖలు చేశారని సాత్యకి సావర్కర్ ఆరోపించారు. అందులో పేర్కొన్న వాస్తవాలకు, ప్రస్తుత కేసుతో ఎటు-వంటి సంబంధం లేదని మీడియాతో అన్నారు. ఇదిలా ఉండగా.. ఈ కేసులో రాహుల్ గాంధీకి కోర్టు ఇప్పటికే బెయిల్ మంజూరు చేసింది.

# తెలంగాణ పట్ల కేంద్రం వివక్ష



**అధునాతన ప్యాకేజీ కంపెనీకి దక్కని అనుమతి**

**కేంద్రం తీరుపై మంత్రి శ్రీధర్ బాబు అసహనం**

**అక్షర వేదం/హైదరాబాద్,ఆగస్ట్13:** తెలంగాణకు వచ్చే కంపెనీలకు అనుమతి ఇచ్చే విషయంలో కేంద్రం వివక్ష చూపుతోందని మంత్రి శ్రీధర్ బాబు విమర్శించారు. బుధవారం మంత్రి మాట్లాడుతూ.. ఏపీకి కొత్త ప్రాజెక్టులు కేటాయించి, తెలంగాణను మాత్రం పక్కన పెడుతోందన్నారు. ప్రపంచస్థాయి అధునాతన ప్యాకేజింగ్ కంపెనీ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని, ఇందుకోసం మహేశ్వరంలో 10 ఎకరాల విలువైన భూమిని కేటాయించడంతో పాటు-, రాయితీలు ఇచ్చేందుకు ఆమోదిస్తూ అన్ని అనుమతులను రికార్డు స్థాయిలో పూర్తి చేశామన్నారు. అయినా కానీ, కేంద్ర క్యాబినెట్ పరిశ్రమ ఏర్పాటుకు అనుమతి ఇవ్వడం లేదన్నారు. ఏపీలో మాత్రం ఇలాంటి ప్రాజెక్టుకే కేంద్రం ఆమోదం తెలిపిందన్నారు. అయితే అక్కడ ఇప్పటివరకు ఎలాంటి భూకేటాయింపులు జరగలేదని, ప్రతిపాదనలు కాగితాలకే పరిమితమైనా వారికి అనుమతులు ఎలా ఇచ్చారంటూ ప్రశ్నించారు. కేంద్రం ఇలాంటి చర్యల వల్ల అంతర్జాతీయ పెట్టు-బడిదారులకు ఏం సందేశం ఇవ్వాలనుకుంటుందని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇలాంటి రాజకీయ నిర్ణయాలు తెలంగాణ అభివృద్ధికి తీవ్ర ఆటంకం కలిగిస్తున్నాయని, కేంద్ర వ్యవహారశైలిని రాష్ట్ర ప్రభుత్వం తూర్పారబడుతుందన్నారు.

# నెక్లెస్ రోడ్డులో నేడు హర్ ఘర్ తిరంగా యాత్ర

**అక్షర వేదం/హైదరాబాద్,ఆగస్ట్13:** దేశ ప్రజల్లో జాతీయ భావాన్ని మరింత పెంచేందుకు బిజెపి చేపట్టిన 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా గురువారం నెక్లెస్ రోడ్డు నుంచి అంబేద్కర్ విగ్రహం వరకూ భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు- ఆ పార్టీ ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి తెలిపారు.79వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని మూడు రోజులుగా దేశ వ్యాప్తంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలు జరుగుతున్నాయని మనోహర్ రెడ్డి బుధవారం విలేఖరుల సమావేశంలో చెప్పారు. ఇదిలాఉండగా గురువారం ఉదయం 10.30 గంటలకు నెక్లెస్ రోడ్డు నుంచి ప్రారంభమయ్యే తిరంగా ర్యాలీలో పార్టీ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు ఇతర ముఖ్య నాయకులూ పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ ర్యాలీలో విద్యార్థులూ పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా 4-0 లక్షల ఇండ్లపై త్రివర్ణ పతాకాలు ఎగుర వేసేందుకు ఏర్పాట్లు- చేశామని ఆయన చెప్పారు. కుల, మతాలకు, రాజకీయాలకు అతీతంగా నాయకులు, కార్యకర్తలు, ప్రజలూ ఇందులో పాల్గొనాలని ఆయన కోరారు. ఇప్పటికే రెండు రోజులుగా తిరంగా ర్యాలీలు జరుగుతున్నాయని ఇందులో తమ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొంటు-న్నారని ఆయన తెలిపారు. ప్రజలంతా ఐక్యంగా నిలబడి దేశ భక్తిని చాటాలని మనోహర్ రెడ్డి కోరారు. ప్రధాని మోడి పిలుపుతో ప్రజల మధ్య జాతీయ ఐక్యతను చాటే ఘనత దక్కిందన్నారు.



## వివాహ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐపీసీ హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్ నేషనల్ హెడ్ డా. జిల్లెల ఆదిత్య రెడ్డి



**అక్షర వేదం/వనపర్తి :** హైదరాబాద్ ఎల్.బీ. నగర్ లోని వన్ కన్వెన్షన్ లో జరిగిన వనపర్తి బండారు నగర్ కి చెందిన యుగంధర్ వారి వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసిన ఏఐపీసీ హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్ నేషనల్ హెడ్ డా. జిల్లెల ఆదిత్య రెడ్డి ఈ కార్యక్రమంలో వారితో పాటు రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సాయి నీకేష్ పాల్గొన్నారు.

## ముంపు ప్రాంతాలకు శాశ్వత పరిష్కారం చూపండి

### - కమిషనర్‌కు వినతి పత్రం అందజేసిన బిజెపి పార్టీ అధ్యక్షుడు



**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజిగిరి/మేడిపల్లి: పిర్జాదిగూడ, ఆగస్టు13:** ఏడు సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లోని విష్ణుపురి కాలనీ, గణేష్ నగర్, శ్రీ రామ ఆర్టిసి కాలనీ, చెన్నారెడ్డి ఎంక్లేవ్, శ్రీపాద ఎంక్లేవ్, న్యూ భవాని కాలనీలో చిన్న వర్షానికి నీట మునిగి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం చేపట్టిన భూగర్భ డ్రైనేజీ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చేయాలని మున్సిపల్ కమిషనర్ ను కలిసి వినతిపత్రం అందజేసిన బిజెపి పార్టీ శ్రేణులు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ అధ్యక్షుడు రాంపల్లి యాదగిరి గౌడ్, సీనియర్ నాయకులు నల్ల భాస్కర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి మల్లెల సంతోష్, ఉపాధ్యక్షురాలు మాధవి లత, వెంకటేష్ గౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## పారిశుద్ధ్య పనులను పరిశీలించిన కమీషనర్



**అక్షర వేదం/కోరుట్ల ఆగస్ట్ 13:** మెట్ పల్లి మున్సిపాలిటీ పరిధిలో 12వ వార్డులో పారిశుద్ధ్య పనుల ను పర్యవేక్షించి భారీ వర్షాలు ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అవగాహన చేసినారు కమిషనర్ మాట్లాడుతూ 12వ వార్డులో మెయిన్ డ్రైనేజ్ పారిశుద్ధ్య పనులను పరిశీలించడం జరిగిం దని భారీ వర్షాలు ఉన్నందున ప్ర జలు అప్రమత్తంగా ఉండాలని పి ల్లలను బయటకు వెళ్లకుండా చూ డాలని ఎక్కడైనా వర్షం నీరు ఆగి ఉన్నచో మున్సిపల్ కార్యాలయా నికి గాని, సంబంధిత వార్డు జవా న్ కు గాని తెలియజేయాలని మా సిబ్బంది వచ్చి వర్షపు నీరు క్లియర్ చేస్తారని తెలిపినారు ప్రజలు రోడ్డు పై నుంచి వెళ్లేటప్పుడు నాళాలను, మ్యాన్వల్స్ గుర్తించి చూసుకొని వె ళ్లాలని తెలిపినారు.ఈ కార్యక్రమం లో కమిషనర్ టి .మోహన్, శానిట రీ ఇన్స్పెక్టర్ రత్నాకర్,ఎన్విరాన్మెం టల్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**అక్షర వేదం/రామన్నపేట ఆగస్టు 13:** రామన్నపేట మండలం దుబ్బాక గ్రామానికి చెందిన కంబాలపల్లి ధనుంజయ్య కుమారుడి వివాహానికి హాజరైయారు.రామన్నపేట పట్టణానికి చెందిన ఆకవరపు నర్సింహా చారి కుమార్తె వివాహానికి హాజరైయారురామన్నపేట మండలం శోభనాద్రిపురం గ్రామానికి చెందిన పరమేష్ సోదరి వివాహానికి హాజరైయారు.



# ఎస్ఎల్‌జీ హాస్పిటల్స్, అజెంక్య డీవై పాటిల్ కీలక ఒప్పందం

**• నిజాంపేటలో అత్యాధునిక 800 పడకల ఆసుపత్రి**




**హైదరాబాద్, ఆగస్ట్ 13 (అక్షర వేదం) :** ఎస్ఎల్‌జీ హాస్పిటల్స్, అజెంక్య డీవై పాటిల్ హెల్త్‌కేర్ సంస్థలు ఒక వ్యూహాత్మక నిర్వహణ ఒప్పందంపై సంతకాలు చేశాయి. దీని ద్వారా హైదరాబాద్‌లోని నిజాంపేటలో 800 పడకల అత్యాధునిక మల్టీ-స్పెషాలిటీ ఆసుపత్రిని కలిసి నిర్వహిస్తాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని ప్రజలకు తక్కువ ఖర్చుతో మంచి వైద్యం అందించడమే ఈ రెండు సంస్థల లక్ష్యం. ఈ కొత్త ఆసుపత్రిలో అత్యవసర చికిత్స, గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి వాటికి మంచి వైద్యం అందుబాటులో ఉంటుంది. దీనివల్ల ఈ ప్రాంత ప్రజలకు వైద్యం కోసం వేరే చోటుకు వెళ్లాల్సిన అవసరం తగ్గుతుంది. ఆసుపత్రి నిర్మాణాన్ని దశలవారీగా పూర్తి చేస్తారు. ఒక్కో దశ పూర్తయిన తర్వాత కొత్త సేవలను ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా ఎస్ఎల్‌జీ హాస్పిటల్స్ చైర్మన్ దండు శివ రామ రాజు మాట్లాడుతూ అందరికీ మంచి వైద్యం అందించాలనే తన కల ఈ ఆసుపత్రితో నెరవేరుతుందని అన్నారు. అజెంక్య డీవై పాటిల్ హెల్త్‌కేర్ చైర్మన్ డాక్టర్ అజెంక్య పాటిల్ మాట్లాడుతూ ఈ ఒప్పందం వల్ల రెండు సంస్థల సేవలు విస్తరించి, హైదరాబాద్ ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందని చెప్పారు. ఈ ఒప్పందానికి యూకేలోని ఆప్టిమస్ ఇన్వెస్ట్‌మెంట్స్ అనే సంస్థ సలహాలు ఇచ్చింది. ఈ సంస్థకు చెందిన అభయ్ అహుజా ఈ భాగస్వామ్యం దేశంలోనే ఇతర ఆరోగ్య సంస్థలకు ఒక మంచి ఉదాహరణగా నిలుస్తుందని అన్నారు. ఈ ఆసుపత్రి వల్ల హైదరాబాద్ వైద్య కేంద్రంగా మరింత బలోపేతం అవుతుంది. అలాగే, ప్రజలకు సరసమైన ధరల్లో, నమ్మకమైన వైద్య సేవలు అందుతాయి.

## డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి వారి కృషితో ఉద్యాన విస్తరణ అధికారుల నియామకం



**అక్షరవేదం/వనపర్తి :** గత బిఆర్ఎస్ ప్రభుత్వం కరోనా సమయంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఉద్యాన విస్తరణ అధికారులను విధుల నుంచి తొలగించడం జరిగింది. ఉద్యాన విస్తరణ అధికారులు అందరూ కలిసి హైదరాబాద్ మహాత్మ జ్యోతిబాపూలే ప్రజా భవన్ ప్రజావాణిలో ప్రజావాణి ఇంచార్జ్ ,రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి వారి దృష్టికి తీసుకొని వెళ్లగా వారు వెంటనే స్పందించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వారి దృష్టికి, పై అధికారుల దృష్టికి ఉద్యాన విస్తరణ అధికారుల కొరత వల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విన్నవించగా వారు స్పందించి రాష్ట్ర వ్యాప్తంగా 175 మంది ఉద్యాన విస్తరణ అధికారులను విధుల్లోకి తీసుకోవాలని నిర్ణయించుకోవడం జరిగింది.. చిన్నారెడ్డి కృషి ఫలితంగానే మేము విధుల్లో చేరినామని కృతజ్ఞతగా తన సొంత నివాసంలో చిన్నారెడ్డి కి పూల బొకే ఇచ్చి శాలువాతో సన్మానించి, కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.కార్యక్రమంలో బాల ప్రకాష్ గౌడ్ ,సతీష్ ,రేవతి, శిరీష ,శివలీల పాల్గొన్నారు.

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**• పీర్జాదిగూడ కమిషనర్ త్రిల్లేశ్వర్రావు**



**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజిగిరి/మేడిపల్లి: పిర్జాదిగూడ,ఆగస్టు13:** రానున్న 72 గంటలు భారీ వర్షం ఉన్నందున ప్రజలకు ఏ సమస్య రాకుండా ఉండేందుకు అన్ని విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని కమిషనర్ టిఎస్విఎన్ త్రిల్లేశ్వర్ రావు తెలిపారు.బుధవారం నాడు మున్సిపల్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ మేడ్చల్-మల్కాజ్గిరి గారి ఆదేశాల మేరకు పీర్జాదిగూడ మున్సిపల్ పరిధిలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన అత్యవసర సమావేశంలో ఆయన మాట్లాడుతూ... లోతట్టు ప్రాంతాలు జలమయం కాకుండా తీసుకోవాల్సిన చర్యలు, పారిశుద్ధ్య నిర్వాహణ డ్రైనేజి సమస్యలు, నీరు నిల్వకుండా తీసుకోవాల్సిన జాగ్రతలు, ట్రాఫిక్ సమస్య, ఎలక్ట్రిసిటి నిర్వాహణ, గుంతలను పూడ్చుట, త్రాగునీరు, రోడ్డు పక్కన గుంతలు పూడ్చుట, వంట సమస్యల పై చర్చించారు అత్యవసర సేవలకై కంట్రోల్ రూమ్ నెంబర్లు 900113667, 18004257577 హైడ్రా కంట్రోల్ రూం నెంబర్ 9000113667 ను సంప్రదించాలని కోరారు.అత్యవసర నిమిత్తము మేడిపల్లి, పీర్జాదిగూడ ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలు కల్పించామన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హసీనా, ఇరిగేషన్ డిప్యూటి ఇఇ చెన్నకేశవరెడ్డి,ఎ.ఇ రమేష్, రోడ్లు, భవనాల శాఖ నేషనల్ హైవే డిప్యూటి ఇఇ బి.సరిత, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రవీందర్,మేడిపల్లి సీఐ గోవిందరెడ్డి, టిజిఎస్పిడిసిఎల్ ఎఇలు ప్రదీప్కుమార్, హరినాథ్, సత్యనారాయణరెడ్డి, నగరపాలక సంస్థ అధికారులు డిప్యూటీ ఇ. ఇ జి. సాయినాథ్ గౌడ్, మేనేజర్లు క్రాంతికుమార్, కిశోర్, ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో "శ్రమదానం"




**అక్షర వేదం/కోరుట్ల ఆగస్ట్ 13:** జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆ వరణలో బుధవారం రోజున జాతీ య సేవా పథకం (ఎన్ ఎస్ ఎస్ ) ఆధ్వర్యంలో శ్రమదాన కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో పెరిగిన పిచ్చి మొక్కల ను తొలగించారు.అదే విధంగా జా తీయ రహదారి పక్కన పెరిగిన మొక్కలను, చెట్లను తొలగించా రు.దాంతో ఈ ప్రాంగణమంతా ఆక ర్షణీయంగా తయారయ్యింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎ స్ ప్రోగ్రాం చైర్మన్ మరియు కళా శాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి తొం టి దేవన్న, లెక్చరర్లు అంజయ్య, శ్రీ కాంత్, దశరథం,సత్య శోధన్ లతో పాటు బోధన, బోధనేతర సిబ్బంది లక్ష్మీనారాయణ,బాబు, విద్యార్థు లు తదితరులు పాల్గొన్నారు.

## జి.కె.ఆర్ పాఠశాల ఆధ్వర్యంలో నాయక్ బుడోకాన్ కరాటే అకాడమీ బెల్ట్ గ్రేడింగ్ పరీక్ష




**హైదరాబాద్, ఆగస్ట్ 13 (అక్షర వేదం) :** జి.కె.ఆర్ పాఠశాల ఆధ్వర్యంలో నాయక్ బుడోకాన్ కరాటే అకాడమీ బెల్ట్ గ్రేడింగ్ పరీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 30కి పైగా విద్యార్థులు బెల్ట్ గ్రేడింగ్ పరీక్షను రాశారు. విద్యార్థులు వారు గత 5 నెలలుగా నేర్చుకున్న నైపుణ్యాలను ప్రదర్శించి తమ ప్రతిభను చూపించారు. ఈ సందర్భంగా జి.కె.ఆర్.హై స్కూల్ సంచాలకులు జి.అక్షయ్ కుమార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని పాఠశాల నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అలాగే తమ విద్యార్థులు ఇలాంటివి ఎన్నో కార్యక్రమాలలో పాల్గొని విజయవంతులుగా ఉండాలని కోరారు. నాయక్ బుదోకాన్ కరాటే అకాడమీ అధ్యక్షులు పి.గణేష్ నాయక్ మాట్లాడుతూ ఇలాంటి అవకాశం ఇచ్చినందుకు పాఠశాల సంచాలకులు గి.అక్షయ్ కుమార్ కి ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులకు బెల్టులు, సర్టిఫికెట్లు ప్రదానం చేసి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జి.కె.ఆర్ హై స్కూలు కరాటే శిక్షకులు ఎస్.హేమంత్ కుమార్, కె.రవీందర్, స్నేహ, తదితరులు పాల్గొన్నారు.

## నల్లకుంట కేర్ మోడల్ హై స్కూల్‌లో డ్రాయింగ్ పోటీలు

**• స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఇండస్ఇండ్ బ్యాంక్ ఆధ్వర్యంలో నిర్వహణ • విజేతలకు ప్రిన్సిపాల్ ఆవుల పద్మతో కలిసి బహుమతులు, ట్రోఫీలను అందజేసిన బ్యాంక్ అధికారులు**



**హైదరాబాద్, ఆగస్ట్ 13 (అక్షర వేదం) :** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఇండస్ఇండ్ బ్యాంక్ ఆధ్వర్యంలో నల్లకుంట కేర్ మోడల్ హై స్కూల్‌లో డ్రాయింగ్ పోటీలని నిర్వహించింది. పోటీల్లో గెలిచిన విజేతలకు పాఠశాల ప్రిన్సిపాల్ ఆవుల పద్మతో కలిసి బ్యాంక్ అధికారులు బహుమతులు, ట్రోఫీలను అందజేశారు. ఈ డ్రాయింగ్ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. జాతీయ చిహ్నాలు, దేశ చరిత్ర మరియు విలువల ప్రాముఖ్యతను హైలైట్ చేసే వివిధ కార్యకలాపాలు, పాఠాల ద్వారా పిల్లలలో దేశభక్తిని పెంపొందించవచ్చని కేర్ మోడల్ హై స్కూల్ ప్రిన్సిపాల్ ఆవుల పద్మ అన్నారు.

## ముంపు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి

**• ప్రజల భద్రతే ప్రాధాన్యం: కమిషనర్ శైలజ**



**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజిగిరి/మేడిపల్లి: బోడుప్పల్,ఆగస్టు13:** రాబోయే 72 గంటల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించడంతో, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అత్యవసర చర్యలకు సిద్ధమైంది. బుధవారం నాడు బోడుప్పల్ కమిషనర్ ఏ. శైలజ అధ్యక్షతన, వైద్య ఆరోగ్య, రెవిన్యూ, పోలీస్, విద్యుత్, ఇరిగేషన్ శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. వర్షాల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రతి విభాగం సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మున్సిపల్ సిబ్బందితోపాటు పోలీసు, వైద్య, విద్యుత్ శాఖలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. నీటి ముంపు ప్రాంతాల్లో ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజలకు ముందు జాగ్రత్త చర్యలపై అవగాహన కల్పించడం, అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయం అందించడం, ప్రమాద ప్రాంతాల గుర్తింపు, రక్షణ బృందాల సిద్ధం వంటి అంశాలపై సమావేశంలో చర్చించారు. అత్యవసర సమయంలో కంట్రోల్ రూమ్ నెంబర్ : 040-27215959 ను సంప్రదించాలని తెలిపారు. ఈ సమావేశంలో తహసీల్దార్ హసీనా, పోలీస్ శాఖ నుండి ఇన్స్పెక్టర్ గోవింద రెడ్డి, ఇరిగేషన్ శాఖ నుండి అసిస్టెంట్ ఇంజనీర్ పరమేష్, హెల్త్ డిపార్ట్మెంట్ నుండి మెడికల్ ఆఫీసర్ ప్రణీత్, హైడ్రా అధికారులు, అసిస్టెంట్ మునిసిపల్ కమీషనర్ శ్యామ్ సుందర్ రావు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి జిల్లాకు కొత్తగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా బాధ్యతలు స్వీకరించిన కీమ్యా నాయక్‌ను ఘనంగా సన్మానం

**• చేసిన బంజారా గిరిజన విద్యార్థి సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు శివ నాయక్**

**అక్షర వేదం/వనపర్తి :** ఈ సందర్భంగా శివ నాయక్ మాట్లాడుతూ కీమ్యా నాయక్ ప్రజల సమస్యలు వేగవంతంగా పరిష్కరించడం, రెవెన్యూ పరిపాలనలో న్యాయం, పారదర్శకతను పాటించడం ద్వారా జిల్లా అభివృద్ధికి కీలక భూమిక పోషిస్తారు అని అభినందించారు. మార్గదర్శనం రూపంలో తన వంతు కృషి చేసి, గిరిజనుల సంక్షేమం మరియు విద్యార్థుల అభివృద్ధి కోసం కలసి పనిచేస్తానని శుభాకాంక్షలు తెలుపుతూ ధృఢసంకల్పం వ్యక్తం చేశారు. ఈ సన్మానం పరస్పర గౌరవాన్ని, అభివృద్ధి పట్ల సంకల్పాన్ని ప్రతిబింబిస్తూ, కార్యక్రమం.వనపర్తి జిల్లా నాయకులు సునీల్ నాయక్ శివ నాయక్ మోహన్ చింటూ ఇతరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ పేదలకు లబ్ధి చేకూర్చే పథకాలు చేపడుతుంది

● 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని ఉద్దేశంతో కుల గణన చేపట్టింది:మాజీ ఎంపీ మధు యాష్కీ గౌడ్



**అక్షర వేదం/కోరుట్ల ఆగస్ట్ 13:** కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కోరు ట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ ఎంపీ మధు యాష్కీ గౌడ్ పత్రిక సమావే శం ఏర్పాటు చేశారు. ఈ సమావే శంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రాష్ట్ర ముఖ్య మంత్రి రేవతి రెడ్డి అధ్యక్షతన 6 గ్యారంటీల పథకాలు నెరవేరుస్తుం దని పేదలకు లబ్ధి చేకూర్చే పథకా లు చేపడుతుందని గత బీఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు దోపి డీ చేసిందని తెలంగాణను 100 సంవత్సరాల విధ్వంసం చేసిందని గతంలో నేను ఎంపీగా ఉన్నప్పుడు ఎమ్మెల్యేగా జువ్వాడి రత్నాకర్ చే సిన అభివృద్ధి పనులే ఇప్పటి కని పిస్తున్నాయని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభు త్వం 42 శాతం బీసీలకు రిజర్వేష న్ కల్పించాలని ఉద్దేశంతో కుల గణన చేపట్టిందని దీనిని అసెంబ్లీ లో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వా నికి పంపిందని రాష్ట్రపతి వద్ద ఫై లు ఉందని దీనినీ తెలంగాణ రా ష్ట్ర ఎంపీలు కేంద్రంపై ఒత్తిడి తేవా లని అప్పుడే కేంద్రంలో బిల్లు అమ లు అవుతుందని అప్పుడు బడుగు బలహీన ప్రజలకు ఉద్యోగాలలో ల బ్ధి చేకూరుస్తుందని తెలంగాణలో కల్వకుంట్ల కుటుంబమే ధనికుల య్యారని పేదలు పేదవారీలనే మి గిలారని కోరుట్ల నియోజకవర్గం ఇ న్ని సంవత్సరాలుగా కల్వకుంట్ల వారి ఆస్తులు గెలవకు ముందు ఎం త ఉండే ఇప్పుడు ఎంత ఉందో ప్ర జలు గ్రహించాలని అన్నారు.కోరుట్ల నియోజకవ ర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగారావు, రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు, పట్టణ అధ్య క్షులు జెట్టి లింగం, మండలాధ్యక్షు లు తిప్పిరెడ్డి అంజిరెడ్డి ,యూత్ అ ధ్యక్షులు జెట్టి లక్ష్మణ్, నియోజకవ ర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొ న్నారు

# భారీ వర్షాల దృష్ట్యా కాంగ్రెస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలి

● ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ పిలుపు



**అక్షర వేదం/డోర్నకల్:- ఆగస్టు 13:** రానున్న 48 గంటలపాటు వాతావరణ శాఖ భారీ వర్షాల హెచ్చరిక జారీ చేసిన నేపథ్యంలో, డోర్నకల్ నియోజకవర్గంలోని ప్రతి కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధి, నాయకులు, కార్యకర్తలు పూర్తి అప్రమత్తతతో ఉండి ప్రజలకు తక్షణ సహాయం అందించేందుకు సిద్ధంగా ఉండాలని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ పిలుపునిచ్చారు.లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ఉన్న కాలనీలు, గ్రామాలను గుర్తించి అక్కడి ప్రజలకు అవసరమైన సాయం వెంటనే అందించాలన్నారు."గత అనుభవాల నుండి పాఠాలు నేర్చుకొని, ఈసారి మరింత వేగంగా స్పందించాలి. వర్షం, వరదలతో ఇబ్బందులు పడుతున్న ప్రజల పక్కనే నిలబడి ఆపన్నహస్తం అందించడం మన ధర్మం" అని ఆయన పేర్కొన్నారు.విపత్తు నిర్వహణ శాఖ, మున్సిపల్ శాఖ, విద్యుత్ శాఖ, పోలీసు శాఖ అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షించి, సమస్యలు తలెత్తకముందే ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు.

# మందమర్రిలోనీ కార్మెల్ నూతన డిగ్రీ కాలేజ్‌ను ప్రారంభించిన మంత్రి వివేక్





**అక్షర వేదం/మందమర్రి ఆగస్టు 13:** మందమరిలో ఏర్పాటు చేసిన కార్మెల్ కొత్త డిగ్రీ కాలేజ్‌లిను తెలంగాణ రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రివర్యులు డా వివేక్ వెంకటస్వామి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి విద్యార్థులు, స్కూల్ సిబ్బంది ఘన స్వాగతం పలికారు.మంత్రి మాట్లాడుతూ ఈ కాలేజ్ తెరుచుకోవడంతో ఇక్కడి పిల్లలకు ఉన్నత చదువుల అవకాశాలు పెరుగుతా యి. మంచి విద్య అందించడానికి ఇది ఉపయోగపడు తుంది. పట్టణ, పల్లెల్లో విద్యా సదుపాయాలు పెంచడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది.మందమర్రిలో ఈ డిగ్రీ కళాశాల ప్రారంభం అవ్వడం వలన విద్యార్థులకు చాలా మంచి అవకాశం ఉంటుందని మంత్రి వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు.ఈ కార్యక్రమ ంలో ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, టీచర్లు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# వర్షాల నేపథ్యంలో అత్యవసరం అయితేనే బయటకు రావాలి

● కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దిన్ పాషా



**అక్షర వేదం/కోరుట్ల ఆగస్ట్ 13:** ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండా లని, అత్యవసరం అయితే తప్ప ప్రజలు బయటకు రాకూడదని ప్ర మాదాలకు గురి కాకుండా అవస రమైన జాగ్రత్తలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మెట్ పల్లి పట్టణ మా జీ అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్ది న్ పాషా కోరారు. టీపీసీసీ డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజీత్ రావు ఆదేశాల మేరకు బుధవారం ఆయ న విలేకరులతో మాట్లాడుతూ ప్రజ లకు పలు సూచనలు చేశారు.4 రోజులపాటు భారీ వర్షాలు కురువ నున్నట్లు వాతావరణ శాఖ అధికా రులు పేర్కొంటున్నారని, అందువ ల్ల ప్రజలు భారీ వర్షాల పట్ల అప్రమ త్తంగా ఉండాల్సిన అవసరం ఉంద న్నారు. భారీ వర్షాలు కురుస్తున్న స మయంలో ప్రజలు బయటకు వెళ్ల కుండా ఇంట్లోనే జాగ్రత్తగా ఉండాల ని,పట్టణంతో పాటు పలు మండ లాలు, గ్రామాల ప్రజలు వరద ప్రవా హం ఉన్న వంతెనలు, కల్వర్ట్, రహ దారులపై నుండి దాటవద్దని, శిథిల వ్యవస్థలో ఉన్న ఇండ్లలో నివాసం ఉండవద్దని, తడిగా ఉన్న కరెంట్ పోల్స్, ట్రాన్సఫర్స్ తాకవద్దని, శివా రు ప్రాంతాల్లో చేపల వేటకు ఎవరు వెళ్ళొద్దని సూచించారు.అదే విధం గా రైతులు కరెంటు బావుల దగ్గరికి వెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటించా లని, వరద నీరు వెళ్లే నాలాలు, మ్యాన్ హెూల్స్ సమీపంలోకి వెళ్ల కుండా జాగ్రత్తగా ఉండాలని కోరా రు. విద్యుత్ స్తంభాలు,చెట్లు విరిగి పడే ప్రమాదాలు గతంలో చూశామ ని, కావున ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవా లని సూచించారు. వర్షాలు, వ రద ల వల్ల సహాయక చర్యలు చేపట్టేం దుకు స్థానిక అధికారులు సిద్ధంగా ఉన్నారని, కానీ అన్నిటి కన్నా ము ఖ్యంగా ఎవరికివారు వ్యక్తిగత జా గ్రత్తలు తీసుకోవాలని కోరారు. అ త్యవసరమైతే, ఏదైనా సంఘటన జరిగితే స్థానిక అధికారులకు సమా చారం అందించి సహాయక చర్యలు పొందాలని కోరారు ప్రభుత్వం సం బంధిత కార్యాలయాలలో అధికా రులను అప్రమత్తం చేసిందని ఏదై నా అత్యవసరం అయితే అధికారు లకు సమాచారం అందించాలని సూచించారు.

# అత్యవసర సమాచారం రెడ్ అలర్ట్‌లోకి వనపర్తి జిల్లా

● కురుస్తున్న భారీ వర్షాల దృశ్య అందరూ అప్రమత్తంగా ఉండాలి: ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**అక్షర వేదం/వనపర్తి :**ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ నుంచి అతి భారీ వర్షాల కారణంగా వనపర్తి జిల్లా ఎల్లో జోన్లో నుంచి రెడ్ జోన్ లోకి చేరుకుందని వాతావరణ అధికారులు తెలియజేశారు.కావున వనపర్తి నియోజకవర్గంలోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉంటూ అత్యవసర పరిస్థితుల్లోనే ప్రయాణాలు చేయాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి సూచించడమైనది. మట్టి మిద్దెల్లోనూ శిథిలావస్థకు చేరుకున్న ఇళ్లల్లోనూ నివాసం ఉండేవారు ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చూసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.అత్యవసరం ఉంటేనే ప్రయాణాలు చేయాలని వాగులు వంకలు ఉన్నచోట ప్రయాణాలు చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.వర్షాల కారణంగా ఇబ్బంది పడే వారికి నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు చేయూతనందించి సహకరించాలని ఆయన కోరారు.వర్షం కారణంగా ఎవరైనా అత్యవసర ఇబ్బందులకు గురైతే తనకు నేరుగా ఫోన్ చేయాలని ఆయన సూచించారు. 9494216666 జిల్లా కలెక్టర్ కార్యాలయంలోనూ అత్యవసర సమయాల్లో ఆదుకునేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని ఎటువంటి సమస్య ఉన్న 08545-220351233525 కంట్రోల్ రూమ్ కు ఫోన్ చేయాలని ఎమ్మెల్యే సూచించారు.

# డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

● అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్

**అక్షర వేదం/మహబూబాబాద్ :-ఆగష్టు 13:** డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ అన్నారు,బుధవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా వెల్ఫేర్ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు, ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరితో మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞనేను మాదకద్రవ్యాల పై జరుగుతున్న పోరాటంలో క్రియాశీలక భాగస్వామిని అవుతానని, డ్రగ్స్ రహిత జీవనశైలిని అనుసరిస్తూ నాతోపాటు ఏ ఒక్కరూ డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి కృషి చేస్తానని, డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేస్తానని, నేను డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని. ప్రతిజ్ఞ చేయుచున్నానని,అదనపు కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు, ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి వెల్ఫేర్ అధికారిని శిరీష, బిసి వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాసరావు, మైనారిటీ అధికారి శ్రీనివాస్, ప్రోగ్రాం అధికారులు, ఐసిడిఎస్ సిబ్బంది రాజు, కొప్పు ప్రసాద్, కలెక్టరేట్ లోని అన్ని సంబంధిత విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.




# తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ తల్లి విగ్రహానికి ఘోర అవమానం

- జిల్లా కన్వీనర్ బంగారు దీపక్ డిమాండ్



**అక్షర వేదం/జగిత్యాల ఆగస్ట్ 13:** జగిత్యాల జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ సర్కిల్ వద్ద గత ప్రభు త్వం ప్రతిష్టించిన తెలంగాణ తల్లి విగ్రహం చుట్టూ నిత్యం వేలాదిమం ది జగిత్యాల జిల్లా కేంద్రానికివస్తూ, పోతూ ఉంటారు అలాంటి స్థానం లో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి కుడి చేయి అనివర్య కారణాలవల్ల విరిగిపోవడం జరిగింది. ఆ సంఘ టన జరిగి సంవత్సరాలు గడిచిన ఇంతవరకు స్థానిక మున్సిపల్ అధి కారులు కండ్లకు గంతలు కట్టుకొని ఏ మాత్రం పట్టించుకో కుండా ఉండడం నిజంగానే తెలంగాణ తల్లికి తె లంగాణ రాష్ట్రంలోనే ఘోర అవ మానంగా భావించాల్సి ఉంది కాబ ట్టి వెంటనే స్థానిక ఎమ్మెల్యే, మున్సి పల్ అధికారులు స్పందించి విగ్రహా నికి మరమ్మతులు చేయాల్సిందిగా అంబేద్కర్ సంఘం జిల్లా కన్వీనర్ బంగారు దీపక్ డిమాండ్ చేశారు. నిర్లక్ష్యం వహిస్తే జిల్లాలోని అన్ని అంబేద్కర్ సంఘం ప్రజాసంఘాలు సంప్రదించి పెద్ద ఎత్తున ధర్నా చే స్తామని చెప్పడం జరిగింది

# "పాడి రైతులకు, గొర్రెల, మేకల పెంపకందారులకు ముఖ్య గమనిక"

- రానున్న మూడు రోజుల్లో భారీ వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ వెల్లడించినందున".



**అక్షర వేదం /మరిపెడ:-ఆగష్టు 13:** దివ్యాంగుల సేవా సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు , అక్షర వేదం న్యూస్ రిపోర్టర్ మహబూబాబాద్ జిల్లా ఇన్చార్జి గౌని యాదగిరి (భాల్ని ధర్మారం)."జిల్లా ప్రజలకు నా యొక్క మనవి"" మీ పాడి పశు వులను, గొర్రెలు, మేకలను లోతట్టు ప్రాంతాలకు మేపడానికి తీసుకువెళ్లకూడదు ""భారీ వర్షాలతో పాటు ఈదురు గాలులు, పిడుగులు పడే ప్రమాదం ఉన్నందున పశువులను వర్షం పడేటప్పుడు చెట్ల కింద కట్టేయకుండా పశువుల పాకలో ఉంచి మేత, నీరు అందుబాటులో ఉంచుకోవాలి""వర్షంలో తడిసిన కరెంటు పోల్లు , వైర్ల దగ్గర పశువులను ఉంచితే షాక్ కొట్టే ప్రమాదం ఉన్నందున పశువులను వాటికి దూరంగా ఉంచాలి".

# భాల్ని ధర్మారం గ్రామంలో ముత్యాలమ్మ బోనాల వేడుకలు



**అక్షర వేదం/మరిపెడ :-ఆగష్టు 13:** నేడు భాల్ని ధర్మారం గ్రామంలో ముత్యాలమ్మ బోనాల పండుగ ఘనంగా నిర్వహిం చారు. ఈ వేడుకల్లో భాగంగా సాకలి కులస్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి భక్తి పారవశ్యంతో గ్రామం లో పిల్ల పెద్ద అందరూ గ్రామ ప్రజలు క్షేమంగా ఉండాలని మనస్ఫూ ర్తిగా ముత్యాలమ్మ తల్లికి పూజలు నైవేద్యాలు సమర్పించి ముత్యాలమ్మ తల్లికి మొదటగా బోనాలు సమర్పిం చారు. గ్రామ శివారు నుంచి చివరి వరకు డబుకులు సన్నాయిల తో వాడ వాడ చిన్న పెద్ద గ్రామ ప్రజలు అందరూ కలిసి ముత్యాలమ్మ తల్లికి బోనాలు సమర్పించి పండుగ ఘనంగా నిర్వహించారు.

# ఇందారం గ్రామంలో 65 ఏళ్ల నాటి గడిలో అక్రమంగా వెలిసిన వెంచర్





**అక్షర వేదం/జైపూర్ మంచిర్యాల జిల్లా ఆగస్టు 13:** మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం ఇందారం గ్రామపంచాయతీలోని అమ్మకానికి సొసైటీ భూమి మెడికల్ కాలేజీ కోసం సొసైటీకి 15.06 ఎకరాలు. స్వచ్ఛందంగా దానం ఇచ్చిన గ్రామస్తురాలు 65 ఏళ్ల నాటి గడి. యజమానులుకూడ జీవించి లేకపోవడంతో అక్రమార్కులకు అధికార పార్టీ నాయకుల అండ పాట్లు చేసే విక్రయానికి సిద్ధం చేస్తున్న రియల్ ఎస్టేట్ మాఫియా సొసైటీ భూములకు పర్మిషన్ ఎలా ఇస్తారు. అంటున్న గ్రామస్తుల అధికారులకు ముడుపులు చెల్లించారంటున్న ఆరోపణలు వెల్లువైతున్నాయి. మహేష్ ఎడ్యుకేషన్ సొసైటీ పై మంచిర్యాల జిల్లా కలెక్టర్ స్పందించగలరని ఇందారం గ్రామస్తులు కోరుకుంటున్నారు.

## డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామ్యం అవుదాం

**● మాదకద్రవ్య దుర్వినియోగం లేని సమాజాన్ని నిర్మించడానికి ఐక్యంగా పోరాడుదాం జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు**




**అక్షర వేదం/జోగులాంబ గద్వాల్ ప్రతినిధి ఆగస్టు/13:** నషా ముక్త్ భారత్ అభియాన్-2025 లో భాగంగా మాదకద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా సామూహిక ప్రతిజ్ఞ కార్యక్రమం జిల్లా పోలీస్ కార్యాలయం లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంనకు జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు ఐపీఎస్ హాజరై అధికారులు, సిబ్బంది తో కలిసి మాదకద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా సామూహిక ప్రతిజ్ఞ చేయడం జరిగింది ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.రాష్ట్ర ప్రభుత్వం గంజాయి నిర్మూలన, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా తీసుకుంటున్న చర్యలలో భాగంగా మాదకద్రవ్య దుర్వినియోగం యొక్క దుష్ప్రభావాల గురించి విస్తృత అవగాహన కల్పించే లక్ష్యంతో దేశవ్యాప్తంగా నషా ముక్త్ భారత్ అభియాన్ ను అమలు చేస్తోందని అన్నారు. ఈ అవగాహన ప్రచారం యొక్క 5వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని మాదకద్రవ్య దుర్వినియోగానికి వ్యతిరేకంగా పోలీస్ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు,యువత, మహిళలు, ఉద్యోగులు మరియు ప్రజల నుండి విస్తృత భాగస్వామ్యాన్ని చేయాలనే ముఖ్య ఉద్దేశ్యంతో సామూహిక ప్రతిజ్ఞను నిర్వహించడం జరుగుతుందని అన్నారు.జిల్లా పరిధిలో మాదక ద్రవ్యల సరఫరా, దుర్వినియోగం పై పోలీస్ యంత్రాంగం పూర్తి నిఘా ఉంచిందని, గంజాయి అక్రమ రవాణా సరఫరా,సాగుచేసిన చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని, ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, పీడి యాక్ట్ అమలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం ద్వారా మాదకద్రవ్య దుర్వినియోగం లేని సమాజాన్ని నిర్మించడానికి మన ఐక్య నిబద్ధతకు శక్తివంతమైన చిహ్నంగా ఉపయోగపడుతుంది అన్నారు.ఎస్పీ పోలీస్ అధికారులు సిబ్బందితో కలిసి మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ నేను మాదక ద్రవ్యాల పై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామిని అవుతానని, నేను డ్రగ్స్ రహిత జీవన శైలిని అనుసరిస్తూ, నాతో పాటు ఏ ఒక్కరు డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి కృషి చేస్తానని, డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు మరియు అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేస్తానని, నేను డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని ప్రతిజ్ఞ చేయడం జరిగింది.సాయుధ దళ డి.ఎస్పీ నరేందర్ రావు, కార్యాలయ ఏ. ఓ సతీష్%ఎ%ఆర్. ఐ వెంకటేష్, డీసీ అర్బీ ఎస్సై సుకూర్, ఎస్బి,డీసీ అర్బీ ఐటీ, అడ్మినస్ట్రేషన్ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వన మహోత్సవంలో మహిళలు భాగస్వాములు కావాలి

**● మొక్కలు పంపిణీ చేసిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**





**అక్షరవేదం/గోదావరిఖని: ఆగస్టు 13:** వన మహోత్సవంలో ప్రతి మహిళా భాగస్వామురాలు కావాలని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అన్నారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా బుధవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయ ఆవరణలో ఇంటింటికీ మొక్కలు పంపిణీ చేసే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సంధర్భంగా స్వశక్తి మహిళలతో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ.. మొక్కల పెంపకానికి కోట్ల రూపాయల నిధులు వెచ్చిస్తున్న నేపథ్యంలో వాటిని నాటడం, సంరక్షణా పనులను కూడా మహిళా సంఘాలకే అప్పగిస్తే అవినీతికి తావు లేకుండా ఉంటుందని అన్నారు. మహిళలు తమ కుటుంబ సభ్యుల పేర్లపై మొక్కలు నాటి సంరక్షిస్తే పర్యావరణానికి మేలు చేసినవారవుతారని అన్నారు. స్వశక్తి మహిళలను వివిధ వ్యాపారాలలో భాగస్వాములను చేసి కోటీశ్వరులను చేయాలని తమ ప్రభుత్వం కంకణం కట్టుకొని అనేక ప్రోత్సాహకాలు అందజేస్తుందని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలను చైతన్య పరిచి వారికి సబ్సిడీ రుణాలు ఇప్పించి ఆర్ టి సి బస్సులు , సోలార్ ప్లాంట్లు , పెట్రోల్ బంకులు ఏర్పాటు చేయించడం జరుగుతున్నదని అన్నారు. రామగుండంలో త్వరలో ఈ తరహా యూనిట్లు ప్రారంభం కానున్నాయని అన్నారు. అంతర్గాంలో మహిళల ఉపాధి కోసమే రూ 2.00 కోట్ల అంచనా వ్యయంతో ఒక ఫంక్షన్ హాల్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. స్వయం ఉపాధి యూనిట్ల స్థాపనపై ఆశక్తి ఉన్న స్వశక్తి మహిళలు ముందుకు రావాలని అన్నారు. రామగుండం నగరంలో అనేక అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నాయని అన్నారు. అభివృద్ధి పనులు జరుగుతున్న క్రమంలో తవ్వకాలతో కొంచెం ఇబ్బందులు ఎదురవుతే సర్దుకొని సహకరించాలని అన్నారు. సాధ్యమైనంత త్వరగా పనులు పూర్తయ్యేలా అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. మహిళలను తమ ప్రభుత్వం మహాలక్ష్మీగా గౌరవిస్తూ ఆర్ టి సి బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నదని అన్నారు. ఒక్క గోదావరిఖని ఆర్ టి సి డిపో బస్సుల్లోనే ఏడాదిలో 3.5 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేశారని అన్నారు. ఇందిరానగర్ , ఇందిరమ్మ కాలనీ , పి కె రామయ్య క్యాంప్ తదితర అన్ని మురికివాడల్లో సకల వసతులు కల్పించి అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. భవిష్యత్తులో సప్తగిరి కాలనీ ముంపు కు గురి కాకుండా వరద కాలువ నిర్మించడం తో భవనాల నిర్మాణం పెరిగి అందమైన కాలనీగా రూపుదిద్దుకుంటున్నదని అన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇందిరమ్మ ఇండ్లు అర్హులకు అందజేయడం జరిగిందని అన్నారు. రూ 10 .00 కోట్ల అంచనా వ్యయంతో డబల్ బెడ్ రూమ్ కాలనీలో మౌళిక వసతులు కల్పించడం జరుగుతున్నదని అన్నారు. అదనపు కలెక్టర్, కమిషనర్ (ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ మాట్లాడుతూ.. వన మహోత్సవంలో భాగంగా ఈ ఏడాది రామగుండం నగర పాలక సంస్థకు 4, 80, 000 మొక్కలు నాటాలని లక్ష్యం విధించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా 1, 92,000 మొక్కలు ఇంటింటికీ పంపిణీ చేయాలని లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ నిర్వహిస్తున్న నర్సరీ లతో పాటు యాభయ్ వేల మొక్కలు హెచ్ఎండిఎ నర్సరీ ల నుండి తెప్పించడం జరిగిందని అన్నారు. గృహస్థులకు నచ్చిన మొక్కలను ఇవ్వడంతో పాటు మెప్మా ఆర్ పి లు రిజిస్టర్ లో నమోదు చేసుకొని మొక్క పెరుగుతున్న తీరును కూడా రికార్డు చేస్తారని అన్నారు. అనంతరం మల్కాపూర్ శివారు లోని డంపింగ్ యార్డ్ లో పదిహేనవ ఆర్థిక సంఘం నిధులు రూ 83.00 లక్షల అంచనా వ్యయంతో డ్రై రీసోర్స్ కలెక్షన్ సెంటర్, కంపోస్ట్ షెడ్ నిర్మాణ పనులకు శిలా ఫలకం ఆవిష్కరించి ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ శంఖు స్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ , రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , నగర పాలక సంస్థ సూపరింటెండెంటింగ్ ఇంజనీర్ శివానంద్ , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి వి రామన్ తాజా మాజీ కార్పొరేటర్లు మహంకాళి స్వామి , బొంతల రాజేష్ , ముస్తాఫా తదితరులు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ హామీ విస్మరిస్తే ప్రభుత్వంపై పోరాటమే: పి.ఆర్.టి.యు




**అక్షరవేదం/గోదావరిఖని: ఆగస్టు 13:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించే వరకు పోరాటం ఆపేది లేదంటూ పిఆర్టీయుటీఎస్ పెద్దపల్లి జిల్లా శాఖ అధ్యక్షులు గండు కృష్ణమూర్తి అన్నారు. 35, 40 సంవత్సరాలు సేవచేసి పదవీ విరమణ పొందిన సి.పి.ఎస్ ఉద్యోగి ఆసరా పెన్షన్ కంటే తక్కువ పెన్షన్ పొందబోతున్నాడని కాంట్రీబ్యూటరీ పెన్షన్ ను రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేస్తామని గత ఎన్నికల మేనిఫెస్టో లో పెట్టి అధికారంలోకి రాగానే తాత్సరం చేస్తూ ఉద్యోగుల అత్మాభిమానం దెబ్బతీస్తే సహించేది లేదని ఆయన అన్నారు. పి.ఆర్.టి.యు రాష్ట్ర శాఖ రూపొందించిన సి.పి.ఎస్ వ్యతిరేక మహాధర్నా గోడప్రతిని బుధవారం జిల్లా కేంద్రంలోని పాత మండల రిసోర్స్ సెంటర్ ఆవరణలో జిల్లా ప్రధాన కార్యదర్శి కానుగంటి శ్రీనివాస్ తో కలిసి ఆవిష్కరించారు. సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహదినం సందర్బంగా రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఇందిరపార్క్ వద్ద మహాధర్నా కు పెద్దపల్లి జిల్లా నుండి పెద్దసంఖ్యలో సి.పి.ఎస్ ఉద్యోగులు తరలిరావాలని కోరారు.ఈ కార్యక్రమంలో వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మెతుకు తిరుపతి, రాములు, శ్రీరాముల రాజయ్య, దొమ్మటి రాజేందర్, వేగోలపు సత్యనారాయణ, నీలం నరేందర్, శ్రీనివాస్, ప్రతాపరెడ్డి, రాజమౌళి, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## జోగులమ్మ గద్వాల్ జిల్లాలో భారీ వర్షాలు కురవడం వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: జిల్లా ఎస్పీ



**జోగులంబ గద్వాల్ ప్రతినిధి ఆగస్టు/13:** జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న దృష్ట్యా బీచుపల్లి పుష్కర ఘాట్, మనోపాడ్-అమరావాయి వాగును పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు, ఐపీఎస్ కొన్ని రోజులుగా జిల్లాలో భారీగా కురుస్తున్న వర్షాల కారణంగా కృష్ణ, తుగభద్ర నదులు,చెరువులు, వాగులు ఉదృతంగా ప్రవహిస్తున్న దృష్ట్యా ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు, ఐపీఎస్ బీచుపల్లి పుష్కర ఘాట్ ను, మనో పాడ్ అమరవాయి వాగు ను స్వయంగా సందర్శించి నీటి మట్టం, వరద ప్రవాహం ను పరిశీలించి, లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయుట పై పోలీస్ అధికారులు తీసుకున్న చర్యలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎస్పీ పుష్కర ఘాట్ ప్రాంతాలలో,జిల్లాలో అక్కడక్కడ రోడ్ల పై ఉదృతంగా ప్రవహిస్తున్న వాగుల వద్ద, నది తీరా లోతట్టు ప్రాంతాలలో ప్రజలు ఎలాంటి ప్రమాదాలకు గురి కాకుండా తీసుకోవాల్సిన జాగ్రతల పై అధికారులకు పలు సూచనలు చేశారు. నది తీరా లోతట్టు గ్రామాలలో ప్రజలను అప్రమతం చెయ్యాలని, పుష్కర ఘాట్ దగ్గర భక్తులు, సందర్శకులు నదిలోకి వెళ్లకుండా ఫ్లెక్సీలు,సూచిక, హెచ్చరిక బోర్డ్స్, తగిన ఏర్పాట్లు చేసి పోలీస్ పర్యవేక్షణ ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఉదృతంగా ప్రవహిస్తున్న వాగుల వద్ద ప్రజలు దాటేందుకు ప్రయత్నించకుండా బారికేడ్స్ ఏర్పాటు చేసి సిబ్బంది పర్యవేక్షణ ఉంచాలని అన్నారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ భారీ వర్షాలు కురుస్తున్న దృష్ట్యా ప్రజలు అప్రమతంగా ఉండాలని, వర్షాల నేపత్యం లో పోలీస్ యంత్రాంగాన్ని సంసిద్ధం చెయ్యడం జరిగిందని, వర్షాల సమయంలో విద్యుత్ తీగలు తెగిపోవడం, చెట్లు కూలడం, రహదారులు దెబ్బతినే అవకాశాలు ఉన్నందున ప్రజలకు ఎలాంటి సమస్య తలెత్తిన పోలీస్ డయల్-100 లేదా సంబంధిత పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు.అలాగే పోలీస్ అధికారులతో మాట్లాడుతూ నదులు, వాగులలో నీటి మట్టం పెరుగుతున్న ప్రాంతాల్లో క్రమం తప్పకుండా పహారా విధులు నిర్వహించాలని, రోడ్ల పై బ్రిడ్జ్ లు వంటి ప్రమాదకర ప్రదేశాల వద్ద తగిన హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, అత్యవసర పరిస్థితుల్లో రెస్క్యూ టీమ్‌లు మరియు అవసరమైన పరికరాలను సిద్ధంగా ఉంచుకోవాలని,స్థానిక ప్రజలకు మైక్ అనౌన్స్‌మెంట్స్, సోషల్ మీడియా ద్వారా నిరంతర సమాచారం అందించాలని, విపత్తు నిర్వహణ విభాగంతో సమన్వయం చేస్తూ ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం జిల్లా ఎస్పీ మనో పాడ్ పోలీస్ స్టేషన్ ను సందర్శించి పలు రికార్డ్స్ ను, సిబ్బంది విధులను పరిశీలించారు. ఆయా కేసుల లో శిక్షల శాతం పెంచడం, శాంతి భద్రతలు పర్యవేక్షణ వర్షాల సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రతల పై ఎస్సై చంద్రకాంత్ కూ పలు ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో అలంపూర్ సీఐ రవి బాబు, శాంతి నగర్ సీఐ టాటా బాబు, ఇటిక్యాల, మనో పాడ్ ఎస్సై లు రవి, చంద్రకాంత్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారూ

## డ్రోను రెక్కలు తగిలి ఇద్దరికీ గాయాలు.... కర్నూలు ఆస్పత్రికి తరలింపు

**అక్షర వేదం/జోగులాంబ గద్వాల్ ప్రతినిధి ఆగస్టు/13:** పొలంలో పురుగుల మందు కొడుతున్న సమయంలో ప్రమాదవశాత్తు డ్రోన్ రెక్కలు తగిలి ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారని స్థానికులు తెలిపారు. మానవపాడు మండల పరిధిలోని చంద్రశేఖర్ నగర్ గ్రామంలో ఓరైతుకు చెందిన మొక్కజొన్న పంటకు ఉండవెల్లి మండలం పుల్లూరు గ్రామానికి చెందిన అలీ బాబు డ్రోన్ యజమాని డ్రోన్ సహాయంతో మందులు పిచికారి చేశాడు, ఆయనతోపాటు బొంకూరు గ్రామానికి చెందిన నాగన్న ను, ఆలీ బాబు కూలి కోసం వెంట తెచ్చుకున్నాడు. అయితే డ్రోను ను కిందకు దించే సమయంలో ప్రమాదవశత్తు నాగన్న కుడి చేతికి రెండు వేళ్ళు తెగడంతో పాటు తలకు గాయాలయ్యాయి. డ్రోన్ యజమాని అలీ బాబుకు స్వల్ప గాయాలు అయ్యాయి. మెరుగైన వైద్యం కోసం క్షతగాత్రులను 108 అంబులెన్స్ లో కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



## ఎంఎల్సి చల్లా వెంకట్రామిరెడ్డి పై సంచలన వ్యాఖ్యలు చేసిన బిజెపి జోగులాంబ గద్వాల జిల్లా మాజీ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి

**అక్షర వేదం/జోగులాంబ గద్వాల్ ప్రతినిధి ఆగస్టు/13:** అల్లంపూర్ నియోజకవర్గ ప్రజలు మీకు ఓటెయ్యలేదా ? క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలు మీకు పట్టవా కేవలం ఎన్నికల సందర్భలలో మాత్రంమే నియోజకవర్గ ప్రజలు మీకు అవసరమా! హైదరాబాద్, కర్నూల్ కు కేటాయించి న సమయం లో కనీసం 10% సమయంఐనా మా నియోజకవర్గ ప్రజలకు కేటాయించారా?స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా తప్పకుండా ప్రజల ఆగ్రహం తప్పదు 12-08-2025 అయిజ అయిజ పట్టణం బీజేపీ అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి ఆధ్వర్యంలో గాజుల పేట లో చిన్న పాటి వర్షం కు కాలాని చెరువు ను తలపించినది అక్కడకు వెళ్లి మొత్తం కాలని లో తిరిగిన అనంతరం మీడియా తో రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.నియోజకవర్గ పరిధిలోని పలువాగులు వంకలు చెరువును తలపిస్తున్న, రోడ్ లు , బిర్జ్ లు పూర్తిగా పాడైనా, సీడ్ పత్తి రైతులు సమస్యల వలయం లోఉన్న,100 పడుకల హాస్పిటల్ లో అరకొర వైద్యం కి పరిమితం ఐన తుమిల్ల మల్లమ్మ కుంట రిజర్వాయర్ పూర్తి కాక ,చినోన్పల్లి లింక్ పూర్తి కాకా నెట్టంపాడు 99 ప్యాకేజి పూర్తికాకా, వేముల దగ్గర ఆర్ డి ఎస్ కు లింక్ పూర్తి



చేయక,ఇలా నియోజకవర్గంలో ఎన్నో సమస్యలు ఉంటే అధికారులకు ఎన్నోసార్లు మొర పెట్టిన, ఫలితం సూన్యంఅదేవిదంగా స్థానిక కాంగ్రెస్ నాయకులను అడిగితే మీరు మాకు ఓట్లు వేశారా ? అని ఎద్దేవా చేస్తున్నారు. ఇక స్థానిక ఎం.ఎల్.సి విషయానికి వస్తే 2004, 2009,2014, 2023 ,ఇలా 4 పర్యాయాలు వారిని వారు బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే ఆయన కేవలం హైదరాబాద్ కు లేదా అప్పుడు అప్పుడు కర్నూల్ లో ఉంటారు. కాని ప్రజల సమస్యలు ఏమాత్రం పాటించుకోరు ఫోన్ లిఫ్ట్ చేయరు కేవలం ఎన్నికల సందర్భంలో మాత్రం ప్రజలు అవసరమా అని అన్నారు. ప్రజలు కష్టం లో ఉన్న సందర్భంగా మీరు రాకుంటే మీకు ప్రజలు ఎందుకు ఓటు వేయాలి? రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బి ఆర్ ఎస్ కాంగ్రెస్ పార్టీలకు ప్రజలు బుద్ది చెబుతారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ ప్రదీప్ కుమార్, అయిజ పట్టణ ఉపాధ్యక్షులు బెల్లంకొండ నాగరాజు, ఓబీసీ మోర్చా అయిజ పట్టణ అధ్యక్షులు వెంకటేష్, తెలుగు నర్సింలు, గడిగ రఘు మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

# కోటపల్లి అగ్రికల్చర్ ఏవో ఆఫీసు వద్ద బారులు దీరిన రైతులు



**అక్షర వేదం/కోటపల్లి మంచిర్యాల ఆగస్టు 13:** కోటపల్లి మండల కేంద్రంలో అగ్రికల్చర్ ఏవో ఆఫీసు వద్ద బారులు దీరిన రైతులు 200 యూరియా బస్తాలకు వెయ్యి మంది రైతులు హాజరైనారు ఆ లైన్‌లో ఒకతను పడిపోయినాడు భుజము నొప్పి తో బాధపడుతున్నాడు వచ్చిన యూరియా బస్తాలు ఎటు పోతు న్నవి అసలు దీనికి కారణం ఎవరు అధికారులు స్పందించి కోట పల్లి మండలానికి ఎన్ని యూరియా బస్తాలు వచ్చినవి ఎంత మందికి ఇచ్చినారు పేపర్ ప్రకటన ఇవ్వాలని రైతుల డిమాండ్ చేస్తుందీ. గత నెల రోజులుగా యూరియా కోసం చెప్పులు అరిగేలా తిరుగుతున్నామని, ఒక ఆధార్ కార్డుకు ఒక బస్తా మాత్రమే. ఈ ప్రభుత్వం వచ్చాక తమ బతుకులు ఆగం అయ్యా యని ఆవేదన వ్యక్తం చేసిన రైతులు. వ్యవసాయ అధికారులు యూరియా బ్యాగుల సరఫరా పెంచాలని రైతుల డిమాండ్ చేశారు.

# విద్యార్థులకు యూనిఫాంలు పంపిణీ: లయన్స్ క్లబ్



**అక్షరవేదం/గోదావరిఖని: ఆగస్టు 13:** రామగుండం కార్పొరేషన్ పరిధి ఫర్టిలైజర్ సిటీలోని ఎల్కలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం ఆధ్వర్యంలో క్రీడా యూనిఫాంలు 100 మంది విద్యార్థులకు పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఎల్లప్ప, కార్యదర్శి సారయ్య, ట్రెజరర్ రాజేంద్ర కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ సభ్యులు గంగాధర్ సూచనలతో సీనియర్ సభ్యులు పిడీజి లయన్ తపాడియా సహకారంతో విద్యార్థులకు యూనిఫామ్‌లు అందజేయడం జరిగిందని అన్నారు. అలాగే మంచి విద్యను అభ్యసించి సమాజానికి సేవ చేయాలని పలువురు సూచించారు. రీజియన్ చైర్మన్ రాజేందర్, జిఎంటీ కో ఆర్డినేటర్ రామస్వామి, అలాగే క్లబ్ సభ్యులు గుండా రాజు, సత్యనారాయణ, రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు



**అక్షర వేదం/ దండేపల్లి ఆగస్టు 13:** దండేపల్లి మండలం కొత్త మామిడిపల్లి గ్రామానికి చెందిన కంటెం మౌనిక సత్తయ్య కు గత మూడు నెలలుగా కాలుకు వ్యాధి వచ్చి హైదరబాద్ లోని నిమ్స్ ఆసుపత్రి లో చేరగా వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం ద్వారా గతంలో 2,50,000 వేలు ఎల్ ఓ సి అందచేయగ, వ్యాది నివారణ కాక పోగ మరల 2,50,000 వేల రూపాయల ఎల్ ఓ సి మంచిర్యాల శాసనసభ్యుడు ప్రేమ్ సాగర్ రావు మంజూరు చేయించగా వీరి కుటుంబ సభ్యులకు ఆర్ జి పి ఆర్ స్ జిల్లా అధ్యక్షులు గడ్డం త్రిమూర్తి ఎల్ ఓ సి నీ అందచేశారు. నిరూ పేద కుటుంబం అయిన మాకు ఆపదలో అండగా నిలిచిన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు కి రుణ పడి ఉంటామని వారి కుటుంబ సభ్యులు తెలిపారు. మాజీ జడ్పీటీసీ గడ్డం నాగరాణి త్రిమూర్తి అక్కల కృష్ణ ,బత్తుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డున పడిన విద్య బోధన పట్టించుకోని ఉన్నత అధికారులు



**అక్షర వేదం/భీమవరం ఆగస్ట్ 13:** మంచిర్యాల జిల్లా భీమారం మండలం కేంద్రంలో ధర్మారం గ్రామపంచాయతీ రెడ్డిపెల్లి విలేజ్లో స్కూల్ బిల్డింగ్ లేక పిల్లలు మరియు ఉపాధ్యాయుడు చెట్టు కింద విద్య బోధిస్తున్న సంఘటన గత రెండు సంవత్సరాల నుంచి ఎన్ని వివిధ పేపర్లకు స్టేట్మెంట్ వచ్చినా కూడా పట్టించుకోని అధికారులుతక్షణమే స్కూల్ బిల్డింగ్ సాంక్షన్ చేయాలని తల్లిదండ్రులు వాపోతున్నారు

# మంత్రి శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం

**● ఇండియాస్ 100 మోస్ట్ ఇన్‌ఫ్లూయెన్షియల్ పీపుల్ ఇన్ ఏఐ - 2025' జాబితాలో చోటు**

**అక్షర వేదం/ హైదరాబాద్:** రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం దక్కింది. అనలిటిక్స్ ఇండియా మ్యాగజైన్ తాజాగా ప్రకటించిన 'ఇండియాస్ 100 మోస్ట్ ఇన్‌ఫ్లూయెన్షియల్ పీపుల్ ఇన్ ఏఐ - 2025' జాబితాలో ఆయనకు చోటు లభించింది. తమ సమర్థవంతమైన నాయకత్వం, నూతన ఆవిష్కరణలకు ప్రోత్సాహామిస్తూ భారత్ ను ఏఐ రంగంలో అగ్రగామిగా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తున్న వ్యక్తులకు ఇందులో చోటు కల్పించారు. విధాన రూపకర్తల విభాగంలో మంత్రి శ్రీధర్ బాబుతో పాటు కేంద్ర మంత్రులు అశ్విని వైష్ణవ్, పీయూష్ గోయల్, కేంద్ర మాజీ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్, ఇండియా ఏఐ మిషన్ సలహాదారు ఆకృత్ వైష్, ఇండియా ఏఐ మిషన్ సీఈవో, ఎన్ఐసీ డైరెక్టర్ జనరల్ అభిషేక్ సింగ్, ఎన్ పీసీఐ సీఈవో దిలీప్ అస్బే, నీతి ఆయోగ్ మాజీ సీఈవో అమితాబ్ కాంత్, నాస్కామ్ మాజీ అధ్యక్షులు దేబజాని ఘోష్ తదితర ప్రముఖులను ఎంపిక చేసినట్లు నిర్వాహకులు ప్రకటించారు. **ఏఐ రంగంలో రోల్ మోడల్‌గా తెలంగాణ** మంత్రి శ్రీధర్ బాబు నాయకత్వంలో ఏఐ రంగంలో తెలంగాణ ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ మారిందని, అందుకే ఆయనను ఈ జాబితాలో చేర్చినట్లు అనలిటిక్స్ ఇండియా మ్యాగజైన్ నిర్వాహకులు ప్రకటించారు. 'బాధ్యతాయుతమైన ఏఐ అమలు కోసం సమగ్ర ఏఐ ఆధారిత తెలంగాణ స్ట్రాటజీ అండ్ రోడ్ మ్యాప్ ను రూపొందించడంలో కీలకంగా వ్యవహరించారు. గుడ్ గవర్నెన్స్, నూతన ఆవిష్కరణలు, సురక్షితమైన డేటా షేరింగ్‌ను ప్రోత్సహించేలా దేశంలోనే తొలిసారిగా ఏఐ ఆధారిత తెలంగాణ డేటా ఎక్స్ఛేంజ్ ను ప్రారంభించేందుకు చొరవ చూపారు' అని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబును కొనియాడారు. 'గ్లోబల్ ఏఐ సమ్మిట్ నిర్వహణలోనూ మంత్రి శ్రీధర్ బాబు కీలకంగా వ్యవహరించారు. తెలంగాణలో ఏఐ ఎకో సిస్టమ్ ను మరింత బలోపేతం చేసేలా 2025-26లో 100 గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లను ప్రారంభించాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నారు. ఆర్ అండ్ డీ, నూతన ఆవిష్కరణలు, అత్యంత నైపుణ్యమున్న మానవ వనరులను తయారు చేయాలనే సంకల్పంతో ఏర్పాటు కానున్న ఏఐ యూనివర్సిటీ విషయంలోనూ కీలకంగా వ్యవహరిస్తున్నారు' అని ప్రశంసించారు. ఏఐ రంగంలో తెలంగాణ బ్రాండ్ మరింత విశ్వవ్యాప్తమయ్యేలా మంత్రి శ్రీధర్ బాబుకు దక్కిన ఈ గుర్తింపు దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. **సీఎం రేవంత్ రెడ్డి ప్రోత్సహంతోనే ఈ గుర్తింపు**



**బీ మంత్రి శ్రీధర్ బాబు** ఇది నా ఒక్కడికి లభించిన గుర్తింపు కాదు. యావత్తు తెలంగాణ ప్రజలకు దక్కిన గౌరవం. సమ్మిళిత వృద్ధి, మెరుగైన జీవితాలను అందించేందుకు ఏఐని వినియోగించాలన్న మా ప్రభుత్వ సుదూర దృష్టికి ఈ గుర్తింపు నిదర్శనం. సీఎం రేవంత్ రెడ్డి ప్రోత్సాహంతోనే నాకు ఈ జాబితాలో చోటు దక్కింది. ఆయన నాయకత్వంలో తెలంగాణను ఏఐ కేపిటల్ ఆఫ్ ది గ్లోబ్ గా తీర్చిదిద్దేలా పకడ్బందీ కార్యాచరణతో ముందుకెళ్తున్నాం. నూతన ఆవిష్కరణలకు సమానత్వాన్ని జోడించి, సాంకేతిక పురోగతి ఫలితాలు రాష్ట్రంలోని ప్రతి పౌరుడికి అందేలా కృషి చేస్తున్నాం.

# ఎమ్మెల్యేకి సమాచార హక్కు చట్టం సాధన కమిటీ సభ్యులు వినతి



**అక్షర వేదం/గద్వాల్ ప్రతినిధి ఆగస్ట్ 13:** ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జిల్లా అధ్యక్షులు మహేష్ గౌడ్ నిన్న జరిగినటువంటి సందర్భంగా సమాచార హక్కు చట్టం సాధన సమితి సమావేశంలో భాగంగా జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు మహేష్ గౌడ్ మరియు ప్రధాన కార్యదర్శి ప్రతాప్, అధికార ప్రతినిధి ఈరన్న గౌడ్ , జిల్లా కన్వీనర్ పరుశురాముడు సభ్యులు ఎమ్మెల్యే శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు. **వినతి పత్రం:** ఇట్టి సమాచార హక్కు చట్ట చట్టం సాధన కమిటీ లో భాగంగా గద్వాల ఎమ్మెల్యే గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఇట్టి వినతి పత్రంలో ప్రతి గవర్నమెంటు ఆఫీసు నందు సామాన్య ప్రజల సమస్యలకు తీర్చుటకు లేదా సమాచారం ఇచ్చుటకు ప్రతి ఆఫీస్ నందు పిఓఐ ఏపీఓఐ ఆఫీసర్లు నియామకాలు జరిపించాలని ఎమ్మెల్యే కి సమాచార హక్కు చట్టం సాధన కమిటీ అధ్యక్షులు మహేష్ గౌడ్ సంబంధిత టీం ఎమ్మెల్యే ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయ్ కుమార్, మాజీ ఆలూరు ఎంపిటిసి ఆనంద్ గౌడ, కుమార్ , సింగిల్ విండో డైరెక్టర్ రఘు కుమార్ శెట్టి, డీలర్ తిమ్మప్ప, మేస్త్రి తిమ్మప్ప, రూమ్ నరసింహులు, జిల్లా కోఆర్డినేటర్ లింగన్న , మల్లకల్ మండల ప్రెసిడెంట్ సిద్దయ్య,ఐజ మండల ప్రెసిడెంట్ రామాంజనేయులు మరి ఇతరులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయదారులకు సరిపడ యూరియా బస్తాలు అందుబాటులో ఉన్నాయన్న వ్యవసాయ అధికారి



**అక్షర వేదం/మంథని,ఆగస్టు13:** మంథని మండలంలో బుధవారం రోజు వరకి 120.148 మెట్రిక్ టన్నులు యూరియా అందుబాటులో ఉందని వ్యవసాయ సహాయ అధికారి ఎన్.అంజని బుధవారం రోజు ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. ఇప్పటివరకు మంథని మండలానికి 2258.68 యూరియా నిల్వలు వచ్చాయన్నారు. మంథని మండలంలో ప్రతి షాపులో యూరియా అందుబాటులో ఉందని తెలిపారు యూరియా విషయంలో ఆందోళన చెందవద్దని రైతులకి తెలపడం జరిగింది. రైతులు కూడా ముందస్తు యూరియా కొనుగోలు చేసి నిలువలు చేసుకోరాదని తెలిపారు. అధిక ధరలకి రైతులకు అమ్మినచో కఠిన చర్యలు తీసుకుంటామని సోకాజ్ నోటీసులు ఇవ్వబడతాయని వారు ఆదేశించారు. మంథనిలో రాజరాజేశ్వర,తిరుమల ఫర్టిలైజర్స్, వెంకటేశ్వర ఫర్టిలైజర్,పవన్ సాయి ఫర్టిలైజర్స్ ను తనిఖీ చేయడం జరిగింది..

# ప్రజా ప్రభుత్వంలో పరిశుభ్రతకు ప్రాధాన్యత



**అక్షర వేదం/మంథని, ఆగష్టు,13 :** 10వ వార్డులో డ్రైనేజీలు శుభ్రం చేయిస్తున్న యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పెంటరి రాజుమంథని పట్టణం, వర్షాలు అధికంగా కురువడంతో డ్రైనేజీ శుభ్ర పరచడంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించినట్లు మంథని పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెంటరి రాజు తెలిపారు. దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, దుద్దిళ్ళ శ్రీను బాబ లు వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి కేంద్రీకరించాలని ఆదేశించడంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన వెల్లడించారు. మున్సిపల్ పరిధిలోని 10వ వార్డులో బుధవారం మున్సిపల్ కమిషనర్ వెంకన్న సహకారంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు. డ్రైనేజీల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించడం అలాగే దోమల బెడద లేకుండా బ్లీచింగ్ పౌడర్ మున్సిపల్ సిబ్బందితో చల్లించినట్లు రాజు పేర్కొన్నారు. వర్షాలు అధికంగా ఉన్న మూలంగా ఎప్పటికప్పుడు డ్రైనేజీలను శుభ్రపరచాలని ఆయన మున్సిపల్ కమిషనర్ను కోరారు. ఈ సందర్భంగా వార్డు పరిధిలో ఎదుర్కొంటున్న సమస్యలను ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కు పట్టణ ప్రజలు వివరించారు. ఎక్కడ ఎటువంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని ఆయన ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య, కిషోర్ రెడ్డి, సోషల్ మీడియా జిల్లా ఇన్చార్జి ఆరెల్లి కిరణ్, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# జాతీయ జెండాలతో హర్ ఘర్ తిరంగా ర్యాలీ..

**● మహనీయుల విగ్రహాలను శుద్ధి చేసిన బిజెపి నేతలు..**



**అక్షర వేదం, హైదరాబాద్:** 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని హర్ ఘర్ తిరంగా కార్యక్రమాల్లో భాగంగా బిజెపి నాయకులు స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న మహనీయుల విగ్రహాలను శుద్ధి చేశారు. బిజెపి సీనియర్ నాయకులు అంబాల రాజేశ్వరరావు ఆధ్వర్యంలో వారసుగూడ శివాజీ విగ్రహం నుండి సీతాఫల్మండి అంబేద్కర్ విగ్రహం వరకు హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి మహంకాళి జిల్లా అధ్యక్షులు గుండగోని భరత్ గౌడ్ హాజరై విద్యార్థులు స్థానిక ప్రజలు నాయకులతో కలిసి ర్యాలీలో జాతీయ జెండాను పట్టుకొని ముందుకు సాగారు. అనంతరం సీతాఫల్మండి చౌరస్తాలో మహనీయుల విగ్రహాలను శుద్ధి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ శాంతి కోసం ప్రధాని నరేంద్ర మోడీ ప్రయత్నిస్తున్నారని భారత దేశ ప్రజలంతా మోడీకి మద్దతుగా నిలవాలని కోరారు. దేశ ఐక్యత కోసం హర్ ఘర్ తిరంగా ర్యాలీలో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేకల సారంగపాణి, కృష్ణమూర్తి, కనకట్ల హరి బిజెపి నాయకులు కార్యకర్తలతో పాటు విద్యార్థులు భారీగా పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి జాతర అభివృద్ధి పనులపై దృష్టి



**అక్షర వేదం/భూపాలపల్లి, ఆగష్టు 13:** జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు బుధవారం బుగులోని శ్రీ వెంకటేశ్వర స్వామి జాతర అభివృద్ధి చర్యలపై సమీక్ష నిర్వహించారు. జాతర ప్రాంగణంలో అవసరమైన మౌలిక వసతులు, రహదారి సదుపాయాలు, త్రాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్య ఏర్పాట్లపై అధికారులు సమగ్ర ప్రణాళిక రూపొందించాలని సూచించారు. భక్తులు ఎక్కువగా వచ్చేలా ప్రాచుర్యం కల్పనకుకోనేరు, బావి పుననిర్మాణం, మెట్లు వెడల్పు, వెళ్ళడానికి తిరిగి రావడానికి మెట్లు, మెట్లకు రైలింగ్ ఏర్పాటు, కల్యాణ మండపం నిర్మాణం, భక్తులు తల నీలాలు ఇవ్వడానికి కల్యాణ కట్ట, వైపు లైన్ల ద్వారా మంచినీటి సౌకర్యం, మౌలిక వసతులు కల్పనకు అవసరమైన అటవీశాఖ భూమిని కేటాయించాలని అటవీ శాఖ అధికారికి సూచించారు. అభివృద్ధి చేసేందుకుఅధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. విశేష ప్రాధాన్యత ఉన్న ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయడం ద్వారా అధిక సంఖ్యలో పర్యాటకులు వచ్చే అవకాశం ఉందని, తద్వారా ఈ ప్రాంతం పర్యటకంగా అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. అంతకు ముందు ప్రాంగణంలో వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మొక్కలు నాటారు. పచ్చదనం పెంపుదల ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, ఆర్ అండ్ బి,.పీఆర్ ఈఈ లు రమేష్, వెంకటేశ్వర్లు, తహసీల్దార్ శ్వేతా, ఎంపిడిఓ వెంకటేశ్వర రావు పాల్గొన్నారు.

అక్షర వేదం
ప్రతి అక్షరం ప్రజల పక్షం తెలుగు దిన పత్రిక


# దొంగ ఓట్లతో గద్దెనెక్కిన బిజెపి గద్దె దిగాలి

### ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాడుతున్న రాహుల్ కు ప్రజా సంఘాల మద్దతు



**అక్షర వేదం/కాటారం, ఆగష్టు, 13 :** రాజ్యాంగ శక్తుల ఐక్యతతోనే ప్రజాస్వామ్య రక్షణ.ప్రజాసంఘాల నాయకుడు పీక కిరణ్ బుధవారం కాటారంలో పత్రికా విలేకరుల సమావేశంలో ప్రజాసంఘాల నాయకుడు పీక కిరణ్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఎన్నికలు ఎన్నికల్లో ప్రధాన పాత్ర పోషించే ఓట్లను తారుమారు చేసి దొంగ ఓట్లతో గద్దెనెక్కిన బిజెపి ప్రభుత్వం వెంటనే దిగిపోవాలని ప్రజా సంఘాల నాయకులు, డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా జరగాల్సిన సార్వత్రిక ఎన్నికలను ఇవిఎం ల ద్వారా నాశనం చేయడంతో పాటు దొంగ ఓట్లను నమోదు చేసి అక్రమ పద్ధతిలో గెలిచి రాజ్యమేలుతున్న బిజెపి ప్రభుత్వం వెంటనే గద్దె దిగి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కిరణ్ డిమాండ్ చేశారు. దొంగ ఓట్ల కుంభకోణాన్ని కళ్ళకు కట్టినట్లు బట్టబయలు చేసిన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి దేశంలోని ప్రగతిశీల ప్రజాస్వామ్య శక్తులు అండగా నిలవాలని వారు పిలుపునిచ్చారు. భారతదేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాడుతున్న శక్తులన్నీ ఐక్యం కావాలని, ఇవిఎం లు రద్దయ్యేవరకు పోరాడాలని పిలుపునిచ్చారు. గత 20 సంవత్సరాల నుండి బ్యాంసెఫ్ లాంటి సంస్థలు ఇవిఎం ల రద్దు కోసం పోరాటం చేస్తున్న దొడ్డి దారిన అధికారంలోకి రావడానికి అలవాటుపడిన పాలకవర్గాలు ఇవిఎం లను వీడడం లేదని అన్నారు. దేశంలో బలమైన ప్రతిపక్ష స్థానంలోనున్న కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి నేడు ఐవిఎం లను రద్దు చేసి బ్యాలెట్ ద్వారా ఎన్నికలు నిర్వహించాలని పోరాడడం మంచి పరిణామమని అన్నారు. ఇవిఎం రద్దుతో పాటు దొంగ ఓట్లను తొలగించడం కోసం జరిగే పోరాటంలో రాజ్యాంగ శక్తులు రాహుల్ కు అండగా నిలవాలని కిరణ్ పిలుపునిచ్చారు. దొంగ ఓట్ల కుట్ర, రాజ్యాంగ రక్షణ, ఇవిఎం ల రద్దుకై గ్రామ గ్రామాన జరిగే చైతన్య పోరాటంలో ప్రజా సంఘాలు ముందు వరుసలో ఉంటామని తెలిపారు. దొంగ ఓట్ల కుట్రలో భాగమైన అధికారులను అరెస్టు చేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు అక్కల బాపు యాదవ్. శ్రీనివాస్. తదితరులు పాల్గొన్నారు.

---

## విద్యార్థులకు ఆటంకంగా మారిన హెూల్ సేల్ కూరగాయల మార్కెట్ను తరలించాలి: ఎంఎస్ఎఫ్ జిల్లా నాయకులు రాకేశ్ మాదిగ



**అక్షరవేదం/గోదావరిఖని: ఆగష్టు 13:** గోదావరిఖని పట్టణ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటుచేసిన హెూల్సేల్ మార్కెట్ ని వెంటనే వేరే చోటికి తరలించాలని ఎంఎస్ఎఫ్ పెద్దపెల్లి జిల్లా నాయకులు గుండ్ల రాకేష్ మాదిగ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎం ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం కళాశాల గేటు ముందు విద్యార్థులతో కలిసి నిరసన తెలిపారు. రాకేష్ మాట్లాడుతూ.. కళాశాల మైదానంలోకిపెద్దపెద్ద వాహనాలు రావడం వల్ల కళాశాల మైదానం పూర్తిగా దెబ్బతింటుందని అన్నారు. విద్యార్థులు నడవడానికి కూడా లేనివిధంగా మైదానం దుర్భరంగా మారిపోయిందని, కేవలం హెూల్సేల్ మార్కెట్ మైదానంలో ఏర్పాటు చేయడం వల్లనే ఇలా జరిగిందన్నారుకళాశాల తరగతి గదుల ముందునే వెహికల్స్ పార్క్ చేయడంతో విద్యార్థులు క్లాసుల సమయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అలాగే విచ్చలవిడిగా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని, విద్యార్థులు చెడిపోయే అవకాశం ఉంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కళాశాల మైదానం విద్యార్థుల మానసికోల్లాసానికి క్రీడా కార్యక్రమాలను నిర్వహించడానికి తప్ప, ఇతర కార్యక్రమాలు చేయడానికి కాదని మున్సిపాలిటీ, సింగరేణి యాజమాన్యం, నాయకులు తెలుసుకోవాలని హితవు పలికారు. ఇప్పటికైనా వెంటనే హెూల్సేల్ మార్కెట్ తరలించి విద్యార్థుల ఉన్నత విద్యకు వారి బంగారు భవిష్యత్తుకు సహకరించాలని లేనియెడల మరిన్ని అద్భుతమైన ఆందోళనలు చేపట్టడానికి వెనుకాలమని రాకేష్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ నిరసన కార్యక్రమంలో పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## 19న మరిపెడ బంగ్లాలో జరగబోయే మహాగర్జన సన్నాహక సదస్సుకు విజయవంతం చేయాలని పిలుపునిస్తున్న ఎమ్.స్.పి జాతీయ నాయకులు



**అక్షర వేదం/కురవి , మహబూబాబాద్ :-ఆగష్టు 13:** ఈరోజు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గారి పిలుపు మేరకు మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలో వికలాంగులు, వృద్ధులు వితంతువులు మరియు చేయూత ఫెన్షన్ దారుల ఆగస్టు 19 న మరిపెడ బంగ్లా లో జరగబోయే మహాగర్జన సన్నాహక సదస్సుకు విజయవంతం చేయాలని పిలుపునిస్తున్న ఎమ్.స్.పి. జాతీయ నాయకులు మహబూబాబాద్ జిల్లా ఇంచార్జి ముమ్మిడి వరపు చిన్న సుబ్బారావు మాదిగ ,వి.హెచ్ .పి.స్ జిల్లా అధ్యక్షులు ఎండి పాషా మండల ఇంచార్జి సురుగు ఐలయ్య మాదిగ ,మండల కో ఇంచార్జి బందేల కిరణ్ కుమార్,ఎమ్.స్.పి సీనియర్ నాయకులు మిరియాల శ్రీను,యం.స్.పి బయ్యారం మండల ఇంచార్జి కందిపాటి బిక్షపతి

## డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం: సీపీ



**అక్షరవేదం/గోదావరిఖని: ఆగష్టు 13:** రామగుండం పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో నాషా ముక్త్ భారత్ అభియాన్-2025 లో భాగంగా మాదకద్రవ్యాల దుర్విని యోగానికి వ్యతిరేకంగా సామూహిక ప్రతిజ్ఞ చేశారు. రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ముఖ్య అతిథిగా హాజరై అధికారులు, సిబ్బంది తో కలిసి మాదకద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా సామూహిక ప్రతిజ్ఞ చేయించారు. సీపీ మాట్లాడుతూ..... రాష్ట్ర ప్రభుత్వం గంజాయి నిర్మూలన, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా తీసుకుంటున్న చర్యలలో భాగంగా మాదకద్రవ్య దుర్వినియోగం యొక్క దుష్ప్రభావాల గురించి విస్తృత అవగాహన కల్పించే లక్ష్యంతో దేశవ్యాప్తంగా నాషా ముక్త్ భారత్ అభియాన్ అమలు చేస్తోందని అన్నారు. ఈ అవగాహన ప్రచారం యొక్క 5వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలో మాదకద్రవ్య దుర్వినియోగానికి వ్యతిరేకంగా పోలీస్ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, యువత, మహిళలు, ఉద్యోగులు మరియు ప్రజల నుండి విస్తృత భాగస్వామ్యాన్ని చేయాలనే ముఖ్య ఉద్దేశ్యంతో సామూహిక ప్రతిజ్ఞను నిర్వహించడం జరుగుతుందన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా సరఫరా సాగుచేసిన చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని కేసులు నమోదు చేసి, షీట్స్ ఓపెన్ చేసి పీడియాట్ అమలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఏసిపి మల్లారెడ్డి, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్ ఏవో శ్రీనివాస్, యాంటీ నార్కోటిక్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్, సిసిఆర్ బీ ఇన్స్పెక్టర్ సతీష్, పిసిఆర్ ఇన్స్పెక్టర్ రవీందర్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ బాబురావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్లు భీమేష్, శ్రీనివాస్, ఆర్ ఐ లు శ్రీనివాస్ వామనమూర్తి, సిపిఓ సూపరిండెంట్ లు ఇంద్రసేనారెడ్డి సందీప్, సంధ్య, వివిధ విభాగాలకు చెందిన ఎస్ఐలు, ఆర్ ఎస్ ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలి

● జిల్లా కేంద్రంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు ● నెంబర్ - 7995074803 ● నిత్యం అందుబాటులో సిబ్బంది ● అధికారులందరూ ప్రధాన కార్య స్థానంలోనే ఉండాలి ● ఎన్డిఆర్ఎఫ్,పోలీస్, రెవెన్యూ, ఆర్అండ్బి పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్యశాఖ, అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలి, ● జిల్లా (ఇన్చార్జి) కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో



**అక్షర వేదం/మరిపెడ:-ఆగష్టు 13:** జిల్లాలో అన్నారు, బుధవారం మహబూబాబాద్– మరిపెడ రోడ్డులోని పురుషోత్తమాయగూడెం బ్రిడ్జి, బైపాస్ రోడ్డును పరిశీలించి గత ఏడాది వర్షాల వలన వచ్చిన వరదలను దృష్టిలో ఉంచుకొని చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు,మహబూబాబాద్, మరిపెడ పట్టణలలోని లోతట్టు ప్రాంతాలు, పెద్ద చెరువు, బంధం చెరువు, నిజాం చెరువు, తదితర ప్రదేశాలను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు, పాత భవనాలను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు,ప్రమాదకరంగా ప్రవహించే, చెరువులు, కుంటల వద్దకు ప్రజలు వెళ్లకుండా అధికారులు అందుబాటులో ఉండి అప్రమత్తం చేయాలని, మత్స్యకారులు చేపల వేటకి వెళ్లరాదని,రైతులు ,రైతు కూలీలు పొలాల వద్దకి వెళ్లకుండా చూడాలని,రాత్రి వర్షం కురిస్తే సహాయక చర్యలు చేపట్టెందుకు రిలీఫ్ క్యాంపులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రతి విభాగం సిబ్బంది సమన్వయంతో కలిసి పనిచేసి భారీ వర్షాల వలన ఆస్తి ప్రాణ నష్టం పశుసంపద నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకొని చక చక్యంగా వ్యవహరించాలన్నారు,జిల్లా కేంద్రంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని నిత్యం అందులో సిబ్బంది అందుబాటులో ఉంటారని భారీ వర్షాలు వరదల కారణంగా ఎలాంటి సమస్యలు వచ్చినా ఆ కంట్రోల్ రూమ్ లో సంప్రదించాలని ఆయన ప్రజలకు సూచించారు,అనంతరం మహాత్మ జ్యోతిరావు పూలే (బాలికల) వసతి గృహాన్ని సందర్శించారు, వర్షాకాలంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, రుచికరమైన వేడివేడి ఆహారాన్ని వడ్డించాలని, స్టోర్ గదిని కిచెన్ డైనింగ్ హాల్ స్టడీ రూమ్స్ లను సానిటేషన్ చేయాలని, పిల్లలకు షెడ్యూలు ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని, సూచించారు,ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్లు కృష్ణవేణి, రాజేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్లు విజయానంద్, రాజేశ్వర్, ఎంపిడిఓ వేణుగోపాల్, మరిపెడ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ శరత్ చంద్ర గౌడ్ ,పంచాయతీ , మున్సిపల్ సిబ్బంది తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# భారీ వర్షాల దృష్ట్యా రానున్న 72 గంటలు హై అలర్ట్

● అత్యవసర సమయాల్లో డయాల్ 100 లేదా స్థానిక పోలీస్‌లకు సమాచారం ఇవ్వండి ● అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దు : రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా




**అక్షరవేదం/గోదావరిఖని: ఆగష్టు 13:** రానున్న 72 గంటల పాటు రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలో భారీ వర్షాలు కురుస్తాయని, వాతావరణ శాఖ సూచించిందని, భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కమిషనరేట్ పరిధిలోని ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకి రావద్దని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పోలీసు యంత్రాంగం నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఎవరైనా ఆపదలో ఉంటే వెంటనే, స్థానిక పోలీస్ అధికారులకు లేదా డయల్ 100కి ఫోన్ చేసి పోలీసు వారి సహాయం పొందగలరని తెలిపారు. అధికారుల సూచనలను పాటిస్తూ పోలీసు వారికి సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ప్రతి పోలీస్టేషన్ పరిధిలో ఉన్న చెరువులు, కుంటలు అలుగుల దగ్గర, ప్రధాన రహదారులపై ప్రవహించే వాగులు, వంకల దగ్గర నీటి ప్రవాహం గురించి ముందస్తు సమాచారం తెలుసుకొని , ప్రత్యేక్షంగా వెళ్లి పర్యవేక్షించి పోలీసు అధికారులు, సిబ్బంది అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వాహనదారులు ప్రయాణించేటప్పుడు జాగ్రత్తగా ప్రయాణించండి. వర్షానికి రోడ్లు కొట్టుకుపోయి , గుంతలు ఏర్పడి అందులో నీరు నిల్వ ఉండి ఆ గుంతలు వాహనదారులకు కనిపించక ప్రమాదానికి గురి అయ్యి ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉంది. వర్షాలకు కల్వర్టు, చిన్న చిన్న బ్రిడ్జి ల వద్ద నీరు ప్రవహిస్తున్నప్పుడు వాహనాలతో దాటడానికి సాహసం చేయరాదని సీపీ సూచించారు.

## అత్యవసర పరిస్థితుల్లో దవాఖానకు కావడే దిక్కైంది

**అక్షర వేదం /మహా ముత్తారం,ఆగష్టు 13 :** మండల కేంద్రంలో ఏజెన్సీ ప్రాంతాలైన సింగారం గ్రామపంచాయతీ పరిధిలోని దండేపల్లి గ్రామంలో ఆదివాసి గిరిజనుల నివాసులకి, అక్కడ ఎవరికి ఏమైనా అనారోగ్యం సమస్యలు వస్తే పట్టించుకునే నాధుడే లేడు. వర్షాకాలం సీజనల్ వ్యాధులతో గిరిజనులకు రోగాలు, వ్యాధులు వస్తే హాస్పిటల్ వెళ్లడానికి కనీసం 20 కిలోమీటర్ల దూరం వెళ్లాలి. రోడ్లు లేవు, వాహనాలు లేవు. ఆపద వచ్చిన మనిషిని కావడికి కట్టి అడవిలో వాగులు వంకలు దాటుకుంటూ మోసుకా పోయి ప్రాణాన్ని కాపాడుకోవాల్సిన పరిస్థితులు అటవీ గ్రామాల్లో నెలకొన్నాయి. వెంటనే జిల్లా, మండల వైద్యాధికారులు స్పందించి ఏజెన్సీ గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం రవాణా సదుపాయాలను ప్రభుత్వ వాహన 108 లాంటి సౌకర్యాలను అందుబాటులో ఉండేలా చేయాలని స్థానిక ప్రజలు ఆందోళన.

## నూతన వదువరులను ఆశీర్వదించిన డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్



**అక్షర వేదం/ వీరారం, మరిపెడ:-ఆగష్టు 13:** మరిపెడ మండలం వీరారం గ్రామానికి చెందిన దుస్సా లాలు పద్మ గార్ల తనయుడు రాజేందర్ వెడ్స్ జీవిక ల వివాహము బివిఎన్ ఫంక్షన్ హాల్ ఎల్లంపేట యందు జరిగినది ఇట్టి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన డోర్నకల్ మాజీ ఎమ్మెల్యేశ్రీ డి ఎస్ రెడ్యా నాయక్ హరి నాయక్ , దుస్స నరసయ్య , వెంకన్న నాయక్ ,రాము ,నారాయణ .

## దశదిన కార్యక్రమంలో పాల్గొన బీజేపీ కాంగ్రెస్ నాయకులు







**అక్షర వేదం/జైపూర్ ఆగష్టు 13:** జైపూర్ మండల కేంద్రంలో వేలాల గ్రామంలో ఏం ఆర్ పి స్ మంచిర్యాల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుందిళ్ల మల్లేష్ అన్నగారి వాళ్ళ అమ్మ సుందిళ్ల శంకరమ్మ అనారోగ్యంతో చనిపోవడం జరిగింది వారి యొక్క దశదిన కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది వారి యొక్క కుటుంబానికి ప్రగడ సానుభూతి తెలిపిన . బిజెపి చెన్నూరు ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం అశోక్. ఇందులో పాల్గొన్నవారు బీజేపీ మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి పట్టి వెంకటకృష్ణ ఏం ఆర్ పి స్ మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షులు జలంపల్లి శ్రీనివాస్ కోటపల్లి మాజీ ఎంపీపీ మంత్రి రామన్న బీజేపీ మంచిర్యాల జిల్లా నాయకులు మధుకర్ ఏం ఆర్ పి స్ నాయకులు రవి సతీష్ ఎనగందుల రవితేజ బీజేపీ జైపూర్ మండల్ ప్రధాన కార్యదర్శి రామగిరి రాము బీజేపీ జైపూర్ మండల్ నాయకులు పాగ చందు ఎనగందుల రవి మరియు తదితరులు, జననేత టీపీసీసీ నాయకులు పెర్క శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి

**అక్షర వేదం/నెక్కొండ ఆగష్టు 13:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన మోడెం గోపి వారి కూతురి వివాహ వేడుకకి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి,నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదునూరి సాయి కృష్ణ, నర్సంపేట కోర్టు ఏజిపి అడ్వకేట్ బండి శివకుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,మైనార్టీ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి అన్వర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సింగం ప్రశాంత్, నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# నానితో శేఖర్ కమ్ముల మూవీ?



టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల వైవిధ్యమైన కథలతో ప్రేక్షకులకి మంచి వినోదం పంచుతున్న విషయం తెలిసిందే. ఆయన తెరకెక్కించిన ప్రతి చిత్రం కూడా బాక్సాఫీస్ దగ్గర మంచి వసూళ్లే రాబట్టింది. ఇటీ-వల కుబేర అనే చిత్రంతో పలకరించాడు. ఈ మూవీ కూడా మంచి విజయం సాధించింది. ఇక ఇప్పుడు నానితో ఓ ప్రాజెక్ట్ చేయనున్నట్టు వార్తలు వినిపిస్తున్నాయి. నేచురల్ స్టార్ నాని తన కెరీర్‌ను వైవిధ్యంగా మలుస్తున్నాడు. ప్రేమకథలతో, కుటుంబ డ్రామాలతో ప్రేక్షకుల మనసు దోచిన నాని, ఇటీవల 'హిట్ 3'లాంటి డార్క్ యాక్షన్ థ్రిల్లర్‌తో వైవిధ్యాన్ని చూపించాడు. ప్రస్తుతం శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో 'ది ప్యారడైజ్' చిత్రం చేస్తున్నాడు. ఈ మూవీ తర్వాత శేఖర్ కమ్ముల దర్శకత్వంలో ఓ మూవీ చేయనున్నాడనే వార్త ఫిల్మ్ సర్కిల్స్‌లో చక్కర్లు కొడుతోంది. ఇటీవలే 'కుబేర' మూవీతో మళ్లీ ఫామ్‌లోకి వచ్చిన శేఖర్ కమ్ముల, నానితో కలిసి ఎలాంటి కథను సినిమాగా తీయబోతున్నారా అనే ఆసక్తి పెరుగుతోంది. వీరిద్దరి కాంబినేషన్‌లో ఇది తొలి సినిమా కావడం, ఇద్దరికీ భిన్నమైన ఫాలోయింగ్ ఉండటంతో ఈ ప్రాజెక్ట్‌పై అప్పుడే హైప్ క్రియేట్ అయింది. ఈ మూవీలో హీరోయిన్‌గా సాయిపల్లవి పేరు వినిపిస్తుంది. ఇది నిజమైతే, ఇది నాని - సాయిపల్లవి జోడీకి మూడో సినిమా అవుతుంది. గతంలో వీరిద్దరూ కలిసి నటించిన 'ఎంసీఏ' (2017), 'శ్యామ్ సింగరాయ్' (2021) మంచి విజయం సాధించాయి. ప్రేక్షకుల నుంచి హిట్ పెయిర్‌గా గుర్తింపు కూడా పొందారు. శేఖర్ కమ్ములకు సాయిపల్లవి ఫేవరెట్ హీరోయిన్.



ఇద్దరి కాంబినేషన్‌లో వచ్చిన 'ఫిదా' ఆమెకు స్టార్‌డమ్ తీసుకొచ్చింది. ఆ తర్వాత 'లవ్‌స్టోరీ' కూడా మంచి స్పందన తెచ్చుకుంది. తెలంగాణ యాసలో సాయిపల్లవి చెప్పిన డైలాగులు ఇప్పటికీ ప్రేక్షకులను ఆకట్టు-కుంటు-న్నాయి. ఇప్పుడు అదే దర్శకుడు, అదే హీరోయిన్, కొత్తగా నానితో జత కట్టడం విశేషం.


# పీపుల్ మీడియాపై ముంబై సంస్థ కేసు

## రాజాసాబ్ విడుదలపై ప్రభావం



**టాలీవుడ్ బడా నిర్మాణ సంస్థపై కేసు న**మోదయింది. తమను మోసం చేసారని పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై ముంబైకి చెందిన ఐవివై ఎంటర్‌టెన్‌మెంట్స్ కేసు పెట్టింది. వివరాలలోకెళితే పీపుల్స్ మీడియా సంస్థ నిర్మాణంలో రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా రాజాసాబ్ అనే సినిమాను నిర్మిస్తోంది. అత్యంత భారీ బడ్జెట్ పై చాలా కాలంగా ఈ సినిమాను నిర్మిస్తోంది పీపుల్స్ మీడియా. అయితే వందల కోట్ల బడ్జెట్ తో పీపుల్స్ మీడియా నిర్మిస్తున్న ఈ సినిమాకు ముంబై కు చెందిన ఈ సంస్థ ఆర్థిక భాగస్వామిగా వ్యవహరిస్తోంది. సినిమా షూటింగ్ కు అయ్యే ఖర్చు తదితర వాటికి ఆర్థిక వనరులు సమకూర్చేలా ఇరు సంస్థలు ఒప్పందాలు చేసుకున్నాయి. గ్రాండ్‌గా షూటింగ్ స్టార్ట్ చేసిన పీపుల్ మీడియా మేకర్స్ ఈ సినిమా షూటింగ్ ను అనుకున్న టైమ్ లో ఫినిష్ చేయలేక పోయారు. ఇప్పటికే రాజాసాబ్ అనేకసార్లు రిలీజ్ వాయిదా పడుతూ వచ్చింది. ఈ నేపథ్యంలో పీపుల్ మీడియా తమ ఒప్పందాన్ని ఉల్లంఘించిందని, సినిమా షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయజేకుండా, తమకు ఎలాంటి సమాచారం అందించడం లేదని, మేము ఇచ్చిన డబ్బులు ఎలా ఉపయోగించారనే దానిపై వివరణ కూడా వివరన ఇవ్వలేదని చెబుతూ ఢిల్లీ కోర్టులో కేసు నమోదు చేసింది. అలాగే మేము ఇచ్చిన డబ్బులో ప్రస్తుతం రూ. 218 కోట్లు- తిరిగి ఇవ్వాలని ఈ సంస్థ డిమాండ్ చేస్తోంది. ఇదిలా ఉండగా ఈ సినిమా ఇంకా నాన్-థియేట్రికల్ డీల్‌ను క్లోజ్ కాలేదని, అనుకొని కారణాల వలన రిలీజ్ వాయిదా వేసామని కావాలని తమ పరువుకు భంగం కలిగింస్తున్నారని ఐవివై సంస్థపై కోర్టును ఆశ్రయించింది పీపుల్స్ మీడియా.

# డబ్బులిచ్చి ట్రోల్ చేయిస్తున్నారు




తెరపై ఎప్పుడూ చలాకీగా, నవ్వుతూ కనిపించే స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న తనలో దాచుకున్న తీవ్ర ఆవేదనను బయటపెట్టారు. కొన్నేళ్లుగా తాను ఎదుర్కొంటున్న ఆన్‌లైన్ ద్వేషం, ట్రోలింగ్ గురించి మాట్లాడుతూ ఆమె కన్నీటిపర్యంతమయ్యారు. ఓ నటిగా తన పని తాను చేసుకుంటున్నా, కొందరు తననే ఎందుకు లక్ష్యంగా చేసుకుని ఇంతలా వేధిస్తున్నారని ప్రశ్నిస్తూ భావోద్వేగానికి లోనయ్యారు. తన ఎదుగుదలను అడ్డుకోవాలనుకుంటున్నారని... డబ్బులిచ్చి మరీ ట్రోల్ చేయిస్తున్నారని మండిపడ్డారు.ఇటీవల నిఖిల్ తనేజా హోస్ట్ చేసిన 'వి ఆర్ యువా' ప్లాట్‌ఫామ్‌లోని ఓ కార్యక్రమంలో రష్మిక పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "గత కొన్ని సంవత్సరాలుగా నాపై తీవ్రమైన ద్వేషం ప్రదర్శిస్తున్నారు. ప్రతీరోజూ నిద్రలేవగానే నన్ను ద్వేషిస్తూ వచ్చే నెగటివ్ కామెంట్లే కనిపిస్తాయి. అందరికీ నేనే పంచ్ బ్యాగ్‌లా కనిపిస్తున్నానా? ఈ నొప్పిని నేను భరించలేకపోతున్నాను" అంటూ కన్నీళ్లు పెట్టుకున్నారు.తన మార్ఫింగ్ డీప్‌ఫేక్ వీడియో ఘటనను గుర్తుచేసుకుంటూ రష్మిక తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. "ఆ డీప్‌ఫేక్ వీడియో వచ్చినప్పుడు నేను చాలా భయపడ్డాను. నాకంటే ఎక్కువగా నా కుటుంబ సభ్యులు, ముఖ్యంగా నా చెల్లెలు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. నా కుటుంబంలో ఇలాంటివి చూసే అలవాటు ఎవరికీ లేదు. నావల్ల వాళ్లు భయపడటం నన్ను మరింత బాధించింది" అని తెలిపారు.

"ఒక నటిగా నా పని నేను చేస్తున్నాను. నా నటనతో ప్రేక్షకులను సంతోషపెట్టడానికి ప్రయత్నిస్తున్నాను. అయినా నాపై ఎందుకింత ద్వేషం? నేనేం తప్పు చేశానని నన్ను ఇంతలా టార్గెట్ చేస్తున్నారు?" అని రష్మిక ప్రశ్నించారు. కెరీర్‌లో అగ్రస్థానంలో కొనసాగుతున్నప్పటికీ, వ్యక్తిగతంగా ఎదుర్కొంటున్న ఈ వేధింపులు తనను మానసికంగా కుంగదీస్తున్నాయని ఆమె వాపోయారు. ప్రస్తుతం రష్మిక వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆమె ఆవేదనపై పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు మద్దతు తెలుపుతున్నారు.

# జల్సా మరోమారు సెప్టెంబర్ 2న విడుదల



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా సెప్టెంబర్ 2న ఆయన అభిమానుల కోసం 'జల్సా' సినిమాను మళ్లీ రీ రిలీజ్ చేయబోతున్నారు మేకర్స్. ఈ విషయాన్ని గీతా ఆర్ట్స్ సంస్థ సోషల్ మీడియా వేదికగా అధికారికంగా ప్రకటించింది. గతంలో 2022లో కూడా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా 'జల్సా' సినిమాను 4కె వెర్షన్‌లో రీ-రిలీజ్ చేశారు. అయితే అప్పుడే ఈ చిత్రం రూ.3 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టి రీ-రిలీజ్ సినిమాల్లో కొత్త రికార్డులను సృష్టించింది. అయితే ఈ సినిమాను మళ్లీ చూడటానికి అభిమానులు ఆసక్తి చూపుతుండడంతో సెప్టెంబర్ 2న రీ రిలీజ్ చేయబోతున్నారు మేకర్స్.

# ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేయాలి



స్నేహ చిత్ర పిక్చర్స్ బ్యానర్‌లో ఆర్.నారాయణ మూర్తి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం యూనివర్సిటీ (పేపర్ లీక్). ఈ చిత్రం ఆగస్టు 22న ప్రేక్షకుల ముందుకు వస్తున్న సందర్భంగా ప్రసాద్ ల్యాబ్ లో ప్రత్యేకంగా వీక్షించిన స్టార్ డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్ మీడియా తో మాట్లాడారు.త్రివిక్రమ్ శ్రీనివాస్ మాట్లాడుతూ "నారాయణమూర్తిని అందరం ఎందుకు గౌరవిస్తారు అంటే వారి అభిప్రాయం నచ్చో నచ్చకో ఈ రెండు కాదు. ఆయన చెప్పే తీరు. మీ అభిప్రాయాన్ని మీరు ముందుకు తీసుకెళ్లడంలో మీకున్న నిబద్ధత, మీకున్న నిజాయితీ దాన్ని మాత్రం ఎవ్వరు ప్రశ్నించలేరు. అది మాత్రం నారాయణ మూర్తి సొంతం. నారాయణమూర్తిలా రాజీ పడకుండా బతకడం అందరి వల్ల కాదు. అలా బ్రతకడం అంత తేలిక కాదు. అర్ధరాత్రి స్వాతంత్ర్యం, ఒరేయ్ రిక్షా వంటి చాలా సూపర్ హిట్స్ కొట్టారు నారాయణమూర్తి. ఈ సినిమాలో గద్దర్ పాట నాకు బాగా నచ్చింది. ఆ పాట గద్దర్ రాశారు అని చెప్పిన తరువాత ఇంకా ఆనందం వేసింది. నాకు ఇష్టమైన రచయిత ఆయన. ఆగస్టు 22 న ఈ సినిమాను థియేటర్స్‌లో చూడండి"అని అన్నారు.పీపుల్స్ స్టార్ ఆర్.నారాయణ మూర్తి మాట్లాడుతూ "సినిమా నచ్చింది అని త్రివిక్రమ్ శ్రీనివాస్ చెప్పారు సంతోషం. విద్యను ప్రైవేట్ మాఫియా కబంధ హస్తాల నుంచి విముక్తి చేసి విద్యను జాతీయం చేయాలి. ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేయాలి అని చాటి చెప్పేదే ఈ యూనివర్సిటీ పేపర్ లీక్ చిత్రం"అని తెలిపారు.

# ఒటిటిలోకి వచ్చేస్తున్న 'సూపర్‌మ్యాన్'..



సాధారణంగా సూపర్ హీరో చిత్రలకు భలే క్రేజ్ ఉంటుంది. ముఖ్యంగా చిన్నపిల్లలు ఈ చిత్రాలను చూసేందుకు చాలా ఇష్టపడుతుంటారు. అందులోనూ సూపర్‌మ్యాన్ సిరీస్‌లో వచ్చే సినిమాలు వేరే లెవల్‌లో ఉంటాయి. డిసి యూనివర్స్ నుంచి వచ్చే ఈ సూపర్ హీరో సిరీస్‌లలో ఏ సినిమా అయినా వేరే లెవల్‌లో ఉంటాయి. 1948 నుంచి సూపర్‌మ్యాన్ సిరీస్‌లో సినిమాలు వస్తున్నాయి. అప్పటి నుంచి ఈ సినిమాకు బాక్సాఫీస్‌ను షేక్ చేస్తున్నాయి. తాజాగా ఈ సిరీస్ నుంచి 'సూపర్‌మ్యాన్' సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది.జూలై 11వ తేదీన సూపర్‌మ్యాన్ లేటెస్ట్ చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదలైంది. అయితే ఈ సినిమాకు ఊహించినంత స్పందన రాలేదు. ప్రపంచవ్యాప్తంగా బాక్సాఫీస్ వద్ద ఈ సినిమా ఫర్వాలేదనిపించింది. అయితే విడుదలైన నెల రోజుల్లోనే ఈ సినిమా ఒటిటిలో సందడి చేయనుంది. ఈ విషయాన్ని సినిమా దర్శకుడు జేమ్స్ గన్ అధికారికంగా ప్రకటించారు. ఈ శుక్రవారం సూపర్‌మ్యాన్ మీ ఇళ్లకు వస్తున్నాడు.. ఈలోపు థియేటర్‌లో అందుబాటులో ఉంటే చూసేయండి అంటూ పేర్కొన్నారు. కాగా, అమెజాన్ ప్రైమ్, యాపిల్ టివి, ఫాండంగో ఒటిటిలో ఈ సినిమా స్ట్రీమింగ్ కానుంది.

# బెట్టింగ్ యాప్స్ కేసు..

## ఈడీ విచారణకు హాజరైన నటి మంచు లక్ష్మి




అక్రమ బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్‌కు సంబంధించిన కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దర్యాప్తును ముమ్మరం చేసింది. ఈ కేసులో భాగంగా నటి, నిర్మాత మంచు లక్ష్మీ ప్రసన్న బుధవారం హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయంలో విచారణకు హాజరయ్యారు. ఉదయం సుమారు 10:30 గంటలకు ఆమె బషీర్‌బాగ్‌లోని ఈడీ ప్రాంతీయ కార్యాలయానికి చేరుకున్నారు.

బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసినందుకు గాను కుదుర్చుకున్న ఒప్పందాలు, అందుకు ప్రతిఫలంగా అందుకున్న పారితోషికం, ఇతర ఆర్థిక లావాదేవీల గురించి ఈడీ అధికారులు ఆమెను ప్రశ్నిస్తున్నట్లు సమాచారం. ఈ కేసుకు సంబంధించి మంచు లక్ష్మి నుంచి అధికారులు వాంగ్మూలాన్ని నమోదు చేసే అవకాశం ఉంది. ఇప్పటికే ఈ కేసులో ప్రముఖ నటులు ప్రకాశ్ రాజ్ (జులై 30), విజయ్ దేవరకొండ (ఆగస్టు 6), రానా దగ్గుబాటి (ఆగస్టు 11) ఈడీ అధికారుల ఎదుట హాజరై తమ వివరణ ఇచ్చారు. వారిని సైతం అధికారులు సుమారు 4 నుంచి 5 గంటల పాటు విచారించారు.తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో నమోదైన ఐదు వేర్వేరు ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ఈడీ ఈ కేసులో దర్యాప్తు చేస్తోంది. పబ్లిక్ గ్యాంబ్లింగ్ యాక్ట్-1867ను ఉల్లంఘించి, అక్రమ బెట్టింగ్ యాప్‌లను ప్రోత్సహించారన్న ఆరోపణలతో సుమారు 29 మంది నటులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లపై ఈడీ మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్‌ఏ) కింద కేసు నమోదు చేసింది.గతంలో విచారణకు హాజరైనప్పుడు, తాము కేవలం చట్టబద్ధంగా అనుమతి పొందిన ఆన్‌లైన్ స్కిల్-బేస్డ్ గేమ్‌లను మాత్రమే ప్రమోట్ చేశామని రానా, విజయ్ దేవరకొండ చెప్పినట్లు తెలిసింది. మరోవైపు, తాను ఒక గేమింగ్ యాప్‌నకు ప్రచారం చేసినప్పటికీ, మనస్సాక్షి అంగీకరించక ఎలాంటి పారితోషికం తీసుకోలేదని ప్రకాశ్ రాజ్ ఈడీకి వివరించారు. ఈ కేసులో మరికొంత మంది సెలబ్రిటీలను కూడా ఈడీ విచారించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.